జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 57 | హైదరాబాద్, మే 12 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



## మత మార్పిడులే టార్గెట్..

### డార్క్‌వెబ్‌లో యువతతో కాంటాక్ట్స్

## మాస్టర్ మైండ్‌గా మహ్మద్ సలీం

### రాకెట్ చాట్, తీమ్రా యాప్ లలో చాటింగ్

### కీ ఆఫ్ రైట్ పాత్ యూట్యూబ్ చానల్‌లో ప్రసంగాలు

### ఇద్దరు భార్యలను మతం మార్చేందుకు యత్నించిన సలీం

### 2010లో మూడో భార్య మాన్సీ అగర్వాల్ రిలీజియన్ చేంజ్

ఇస్లాంవైపు ఆకర్షితుడైన సౌరభ్ రాజ్ అలియాస్ సలీం మతమార్పిడులే లక్ష్యంగా పనిచేశాడు. ప్రధానంగా యువతను టార్గెటో చేసిన సలీం.. డార్క్ నెట్ ద్వారా తన కార్యకలాపాలు కొనసాగించినట్టు తెలుస్తోంది. సెలెక్టెట్ పర్సన్స్ కు ఇస్లాం గురించి చెప్పడం.. వారి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాగానే రాకెట్ చాట్,

(మిగతా 5లో..)

## కర్ణాటకలో...

# గెలుస్తం: రేవంత్



హైదరాబాద్: కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని,అక్కడ కాంగ్రెస్ వస్తే తెలంగాణలో అధికారంలోకి వస్తామని టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ బోయినపల్లి రాజీవ్ గాంధీ, ఐడియాలజీ సెంటర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కాసేపు మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో బీజేపీని గెలిపించడానికి కేసీఆర్ పనిచేసిండన్నారు. జేడీఎస్ తో కలిపి బీజేపీ అధికారంలోకి వచ్చేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారని తెలిపారు.కుమార స్వామి సింగపూర్ లో ఉంటే కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండి చక్రం తిప్పేపనిలో ఉన్నారని చెప్పారు. కర్ణాటకలో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు రేవంత్. బీజేపీ ,బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని కర్ణాటక ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. కర్ణాటకలో తెలుగు ఓటర్లుప్రభావితం చేసే సెగ్మెంట్లు 78 వరకు ఉన్నాయని.. మరి ఆ సెగ్మెంట్ల ప్రజలకు బీజేపీని ఓడించమని కేసీఆర్ ఎందుకు పిలుపునివ్వలేదని ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి గాంధీ ఐడియాలజీ ట్రైనింగ్ సెంటర్ గా మారబోతుందన్నారు. 365 రోజులు సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే లీడర్లు ఇక్కడ శిక్షణ తీసుకుంటారన్నారు.

## ఎల్ఎస్ఈజీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న కేటీఆర్



లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ పీఎల్‌సీ హైదరాబాద్‌లో టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బ్యాకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగానికి సంస్థ ఊతమివ్వనున్నది. ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ఉపాధి లభించనున్నది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ లండన్‌లో ఎల్ఎస్ఈజీ గ్రూప్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఆంథోనీ మెక్‌కార్తీతో సమావేశం అయ్యారు. భేటీ అనంతరం మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, ఎల్ఎస్ఈజీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఎంఓయూపై ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, మెక్‌కార్తీ సంతకాలు చేశారు. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్స్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా ప్రొవైడర్‌గా సేవలందిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 దేశాలలో పని చేయడంతో పాటు 190 దేశాలలో వినియోగదారులకు సేవలు అందిస్తున్నది. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఐటీఈ అండ్ సీ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆమె జీతం 30వేలే..

## రూ.7 కోట్ల అవినీతి.. 20 కార్లు, 100 కుక్కలు



మధ్యప్రదేశ్: చురుకైన అమ్మాయి.. మంచి టాలెంట్ ఉండటంతో.. చిన్న వయస్సులోనే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో కనస్ట్రక్షన్ ఇంజినీర్ గా పని చేస్తున్నారు హేమ మీనా. నెల జీతం ఎంతో తెలుసా.. 30 వేల రూపాయలు మాత్రమే.. ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత సంపాదించింది ఎంతో తెలుసా అక్షరాల 7 కోట్ల రూపాయలు.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనే చిన్న వయస్సులోనే ఇంత పెద్ద అవినీతి చేసిన అధికారిణిగా రికార్డుకెక్కారు మీనా. మూడేళ్ల క్రితం అంటే 2020లోనే హేమ మీనాపై లోకాయుక్తకు కంప్లయింట్స్ వచ్చాయి.. అప్పటి నుంచి నిఘా పెట్టిన అధికారులు.. 2023 మే 11వ తేదీ ఆమె ఇంటిపై దాడులు చేశారు. తనిఖీ చేసిన అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం షాక్ అయ్యారు. ఆమె ఇంట్లో 20 కార్లు ఉన్నాయి. అంతేనా 98 ఇంచ్ ల టీవీ ఉంది.. దాని ఖరీదు ఎంతో తెలుసా 30 లక్షల రూపాయలు.. వంద కుక్కలను పెంచుతోంది. దాని కోసం ఏకంగా ఓ షెడ్డు వేసింది. ఆవులు, బర్రెలు కూడా ఉన్నాయి. 20 వేల చదరపు గజాల వ్యవసాయ భూమిని సైతం గుర్తించారు అధికారులు. అంతేనా.. ప్రస్తుతం హేమ మీనా ఉంటున్న ఇంటి ఖరీదు కోటి రూపాయలపైనే ఉంటుంది. కొన్ని ఆస్తులు తన తండ్రి పేరుతో రిజిస్ట్రర్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఆమె ఏడు కోట్ల రూపాయలు సంపాదించినట్లు గుర్తించారు అధికారులు.అది 232 శాతంపైనే ఉందని వెల్లడించారు అధికారులు. (మిగతా 5లో..)

## యాసంగి జొన్న పంటను ప్రభుత్వమే సేకరిస్తుంది



హైదరాబాద్: రైతుల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రైతుల ఏవిధమైన నష్టపోకుండా ఉండేందుకు వారికి అంగడా నిలిచేందుకు చర్యలు చేపడుతున్నారు. రైతులకు మద్దతు ధర విషయంలో కీలక ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధరను ప్రకటిస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండిన యాసంగి జొన్న పంటకు మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ను రాష్ట్ర నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ, 2022-23 యాసంగి సీజన్‌లో పండించిన జొన్న(హైబ్రిడ్) పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మార్క్ ఫెడ్ ఎండి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. యాసంగి సీజన్‌లో పండిన మొత్తం 65,494 మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేసేందుకు కావాల్సిన రూ.219.92 కోట్ల రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు గ్యారెంటి ఇవ్వనున్నది. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట్, గద్వాల్ జిల్లాల పరిధిలో జొన్న పంటను పండించిన దాదాపు లక్షమంది రైతులకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ద్వారా లబ్ది చేకూరనుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

## హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ అద్భుతం: సూరంశెట్టి కిషోర్



మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏం చేస్తుందో హైదరాబాద్ సరూర్‌నగర్‌లో యువ సంఘర్షణ సభలో తెలంగాణ యూత్ డిక్లరేషన్ ద్వారా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేసారని తెలిపారు. ప్రియాంక గాంధీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని నిరుద్యోగ యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి దాని అమలు చేసే బాధ్యత తనదేనని చెప్పడం తెలంగాణ యువత అదృష్టమని అన్నారుయువతకి ఉపయోగపడే పథకాలు18 సంవత్సరాలు నిండిన చదువుకునే ప్రతి యువతులకి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లుఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెలా రూ. 25 వేల పెన్షన్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రతి నిరుద్యోగికి నెలకు 4 వేల రూపాయల భ్రుతి ప్రభుత్వం నుంచి రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణం అందజేత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంఇలాంటి పథకాలు యూత్ డిక్లరేషన్ సభలో ప్రకటించటం చాలా హర్షణీయమన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలు అమలు చేస్తామని ప్రియాంక గాంధీ గారు చెప్పటం చాలా ఆనందదాయకం అన్నారు ఈ పథకాలు ప్రవేశపెట్టినందుకు ప్రియాంక గాంధీ గారికి మధిర మండల కాంగ్రెస్ కమిటీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు, ఆళ్ళ కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు

## జమలాపురంలో రెవెన్యూ అటవీ భూముల సరిహద్దు జాయింట్ సర్వే.



ఎర్రుపాలెం ప్రజా పాలన ప్రతినిధి,మే 12: మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో లోని బండి సిరాయి భూములకు రెవిన్యూ,అటవీశాఖల సంయుక్త ఆధ్వర్యంలో భూముల సరిహద్దు సర్వే ను అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఎఫ్ ఆర్ వో, తాసిల్దారుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జమలాపురం గ్రామంలో గల సర్వే నెం 55 లో ఎస్సి, ఎస్టీ,బిసి కులాల పేదలకు గతంలో ప్రభుత్వం సమిష్టి సొసైటీ ఏర్పాటు చేసి 150 ఎకరాలను కేటాయించింది. దానిలో 123 మంది హరిజన,గిరిజనులకు ఒక్కో కుటుంబానికి అర ఏకరం చొప్పున 56 ఎకరాలకు నేరుగా పట్టాలిచేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది.మిగిలిన 96 ఎకరాలు రెవిన్యూ అటవీశాఖ సరిహద్దుల్లో ఉన్నదని గ్రామ సర్పంచ్ మూల్పూరి స్వప్న తహసీల్దార్ డి.తిరుమల చారికి దరఖాస్తు చేయడంతో తాసిల్దార్ ఇట్టి సమాచారాన్ని కలెక్టర్ కు నివేదికందించారు. కలెక్టర్ అనుమతితో రెవిన్యూ సిబ్బంది,అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా సరిహద్దు సర్వే నిర్వహించారు.రెండు రోజుల్లో సర్వేని పూర్తి చేసి,ప్రభుత్వ భూమికి సరిహద్దులు నిర్ణయుంచి కలెక్టర్ కు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.శ్రీనివాసులు, డిఐలు లూర్థు, శ్రీనివాసరావు,సర్పంచ్ మూల్పూరి స్వప్న,సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,ఎఫ్ఆర్వో విజయలక్ష్మి,ఆర్ఐ టి.అశోక్ కుమార్, రెవిన్యూ,అటవీశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగని రియల్ మాయలు..!



మెదక్, మే 12, :ఎవరి భూములు? ఎవరు అమ్మేస్తున్నారు? రెవెన్యూ రికార్డుల్లో ఎవరి పేరిట ఉన్నాయి? క్షేత్ర స్థాయిలో ఎవరి ఆధీనంలో ఉన్నాయి? .. ఇవన్నీ పక్కన పెట్టేసి రైతుల నుంచి భూములు ఇంకా కొనుగోలు చేయకముందే వందల ఎకరాల లే అవుట్లు అంటూ మార్కెటింగ్ చేస్తున్నారు. కనీసం వారికి అడ్వాన్స్ అమౌంట్ కూడా చెల్లించకుండానే అమ్మేందుకు మార్కెటింగ్ చేస్తున్నారు. జనం నుంచి సొమ్ము వసూలు చేయడం, వారి డబ్బుతోనే భూములను కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.పైసా ఖర్చు, పెట్టుబడి లేకుండా కొన్ని కంపెనీలు రియల్ ఎస్టేట్ మార్కెట్ ని ఏలేస్తున్నారు. రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టండి. ఏడాదిలో పెట్టుబడి తిరిగి తీసుకోండంటూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. వాళ్లకు సంబంధం లేని భూములపైనా వెంచర్లు వేస్తున్నారు. ఐతే క్షేత్ర స్థాయిలో రాళ్లు పాతితే ఎక్కడేం ఉంది? ఎక్కడ ఏ రైతు భూమి? అక్కడి పరిస్థితులేమిటి? అనేది అర్థమయ్యేది. అన్నీ కాగితాల్లోనే చూపిస్తున్నారు. బ్రోచర్లలో కలల ప్రపంచాన్ని చూపిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఏరియాలో 100 ఎకరాల్లో డీటీసీపీ వెంచర్ వేశామంటూ రోహిత్ కన్‌స్ట్రక్షన్ పేరిట జోరుగా ప్రచారం చేస్తున్నారు. కస్టమర్లను ఆకట్టుకునే రీతిలో పెట్టుబడికి ఏడాది తిరగకుండానే సొమ్ము గ్యారంటీ అంటూ నమ్మిస్తున్నారు. ఎకరం ల్యాండ్ ని మీ పేరిటే రిజిస్ట్రేషన్ చేస్తాం.. డెవలప్ చేసిన తర్వాత 1500 గజాల జాగ ఇస్తాం. ఫామ్ ల్యాండ్ కావాలంటే 2904 గజాల స్థలం ఇచ్చేస్తామంటున్నారు. ఐతే ఇదంతా అప్పటికప్పుడేం కాదు. 14 నెలల తర్వాత మాత్రమే మీ ల్యాండ్ సొంతమవుతుంది. ఈ విషయాలేవీ అర్థమయ్యేటట్లు చెప్పరు. ఇప్పుడు ప్రీ లాంచ్ ఆఫర్ అంటూ కస్టమర్లకు ఫోన్లలో మాయాప్రపంచాన్ని చూపిస్తున్నారు. ది బొటానికల్ ఎకో లివింగ్ స్పేసెస్ లో పెట్టుబడి పెట్టండి. ప్రీలాంచ్ ఆఫర్ కింద స్వాగతం పలుకుతున్నాం. డీటీసీపీ ప్లాట్ గజానికి రూ.4666 మాత్రమే. ఫామ్ ల్యాండ్ గజానికి రూ.2400 మాత్రమే. 105 ఎకరాల ప్రెస్టిజియస్ మెగా ప్రాజెక్టు చేపట్టాం. ఎక్కడో కాదు.. ముంబాయి హైవేకి నాలుగు కి.మీ. దూరం. సదాశివపేటకి దగ్గర బుధేరాలోనే ఉన్నది.ఇది డీటీసీపీ ప్రతిపాదిత లే అవుట్. ఫామ్ ప్లాట్లు కూడా ఆర్కిటెక్చరల్ వ్యాల్యూస్, అల్ట్రా మోడరన్ ఎమినిటీస్ కల్పిస్తున్నాం. 50 ఎకరాల డీటీసీపీ లే అవుట్, మరో 50 ఎకరాలు ఫామ్ ప్లాట్స్. ఇందులో షార్ట్ టెర్మ్, మిడ్ టెర్మ్, లాంగ్ టెర్మ్ ఆదాయ మార్గాలు ఉన్నాయి. ఎన్నెన్నో సదుపాయాలు కల్పిస్తాం. మునిపల్లి మండల కేంద్రానికి కి.మీ. దూరంలోనే ఉన్నది. సదాశివపేటకు 5 నిమిషాలు, నిమ్స్ కి 8 కి.మీ. దూరమే. అరగంటలో ఐఐటీ హైదరాబాద్?కి చేరుకోవచ్చునంటూ ది బొటానికల్ ఎకో లివింగ్ స్పేసెస్ పేరిట రోహిత్ కన్ స్ట్రక్షన్స్ అనే సంస్థ చేపట్టిన ప్రాజెక్టుగా ప్రచారం చేస్తున్నారు. రూ.70 లక్షలు పెట్టుబడి పెడితే ఎకరం స్థలం రిజిస్ట్రేషన్. 15 నెలల తర్వాత 1500 గజాల స్థలం ఇస్తారు. ఫామ్ ల్యాండ్ కావాలంటే 24 గుంటలు ఇస్తారు. బై బ్యాక్ ఆఫర్ రూ.1.05 కోట్లు. రూ.35 లక్షలు పెట్టుబడి పెడితే అరెకరం రిజిస్ట్రేషన్. 15 నెలల తర్వాత 750 గజాల స్థలం ఇస్తారు. ఫామ్ ల్యాండ్ కావాలంటే 12 గుంటలు మాత్రమే. బై బ్యాక్ ఆఫర్ రూ.52.5 లక్షలు రూ.18 లక్షలు పెట్టుబడి పెడితే ఎంవోయూ+పీడీసీ చేస్తారు. 15 నెలల తర్వాత 375 గజాల స్థలం. ఫామ్ ల్యాండ్ కావాలంటే 6 గుంటలు ఇస్తారు. బై బ్యాక్ ఆఫర్ రూ.27 లక్షలు. ఎవరైనా కస్టమర్ పెట్టుబడి పెట్టి వెచ్చిస్తే సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పోల్కంపల్లిలోని వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రోహిత్‌న్స్ట్రా కంపెనీ తరపున సింగిరెడ్డి మోహన్ రెడ్డి అనే వ్యాపారి కస్టమర్లకు సేల్ డీడ్ చేస్తున్నారు. ఎకరం స్థలం మార్కెట్ విలువను రూ.2,24,910 మాత్రమే చూపిస్తున్నారు. ప్రచారంలో మాత్రం రూ.75 లక్షలుగా ఉండడం గమనార్హం. పైగా షెడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీలో నాలుగు వైపులా కంపెనీ ల్యాండ్ గానే చూపిస్తున్నారు. అంటే ఎటువైపునా రోడ్డు లేవు. భవిష్యత్తులో కంపెనీతో తెగతెంపులు చేసుకుంటే అమ్మకం కుదరదు. బయటి వ్యక్తులెవరైనా వచ్చి ల్యాండ్ కొనుగోలు చేయడం అసాధ్యం. కంపెనీ పెట్టే ఆంక్షలకు బలి కాకతప్పని పరిస్థితి.రైతుల నుంచి భూమి కొనుగోలు చేయడం, డెవలప్ చేయడం.. ఆ తర్వాత డీటీసీపీ లే అవుట్ అనుమతులు తీసుకోవడం.. అన్నీ పూర్తయిన తర్వాత ప్లాట్లు అమ్మొచ్చు. కానీ రోహిత్‌న్స్ట్రా అనే కంపెనీ 50 ఎకరాలు కూడా కొనుగోలు చేయలేదు. 100 ఎకరాలను మార్కెట్లో పెట్టింది. ఇదే అంశాన్ని 'దిశ' ప్రతినిధి మార్కెటింగ్ తో ఆరా తీయగా సగమే కొనుగోలు చేసినట్లు చెప్పారు. మిగతా సగం కూడా రైతుల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. సగం డీటీసీపీ, మరో సగం ఫామ్ ల్యాండ్స్ వెంచర్లుగా వివరించారు. 15 నెలల తర్వాతే స్థలాన్ని హ్యాండోవర్ చేస్తామన్నారు. మరి రైతులు వారి పొలాను అమ్మడానికి నిరాకరిస్తే పరిస్థితి ఏంటి? ఆ భూములపై వివాదాలు నెలకొంటే ఎలా? అందుకే ముందస్తు అమ్మకాల వైపు కన్నెత్తి కూడా చూడొద్దని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తమ భూమి కాకపోయినా మార్కెటింగ్ చేస్తున్న కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో సీఎం కేసీఆర్ రూటు




హైదరాబాద్ ,మే 12:ఎమ్మెల్యేల అవినీతి వల్ల ప్రభుత్వంపై అవినీతి మరక పడటం బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు కోపం తెప్పిస్తోంది. సంక్షేమ కార్యక్రమాల్లో లబ్ధిదారుల ఎంపికపై ఎక్కడైనా స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల ప్రమేయం లేకుండా చేయాలని నిర్ణయానికి వచ్చారు. జోక్యం చేసుకోవద్దని పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గాల ఇంచార్జి ల ద్వారా అధినేత ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నయి. ఎమ్మెల్యేలు, నాయకులే కాదు.. పార్టీలో, ప్ర భుత్వంలో ఎంతటి స్థాయి ఉన్నవారైనా సరే రెకమండ్ చేసిన అంశాన్ని ఖచ్చితంగా పక్కన పెట్టాల్సిందేనని కేసీఆర్ మౌఖికంగా ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను కేసీఆర్ గతంలో ఎమ్మెల్యేలకు ఇచ్చారు. అయితే ఈ అవకాశాన్ని ఆసరా చేసుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఒక్కో దళితబంధు లబ్ధిదారుడి నుంచి రూ.3 లక్షల చొప్పున వసూలు చేశారని, కొన్ని సంఘటన లను ఉటంకిస్తూ అధినేత వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల్లో వ్యతిరేకత తెచ్చే ప్రమాదం ఉండటంతో పార్టీ పరంగా కఠిన నిర్ణ యాలు తీసుకోవడం మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలు?సతోంది. కొద్ది రోజులుగా అన్ని సంక్షేమ కార్యక్రమాలపై సీఎం కేసీఆర్ స్వయం పర్యవేక్షణ మొదలుపెట్టారు. ప్రధానంగా భూ క్రమబద్ధీకరణ ప్రక్రియలో ఎమ్మెల్యేల పాత్రకు బ్రేక్ వేశారని చెబుతున్నారు. ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ, పేదల సొంతింటికి రూ.3లక్షల నగదు పారితోషికం లాంటి సంక్షేమ పథకాలను త్వరలో ప్రభుత్వం అమలు చేయనుంది. క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారుల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని గత కొద్ది నెలల నుంచి తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59ను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. వీటి ప్రకారం. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న పేదలకు నిబం ధనల ప్రకారం వాటిని క్రమబద్ధీకరిస్తారు. ఈ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. ఆ దిశగా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం కొంతమంది నాయకులకు విస్మయాన్ని కలిగిస్తున్నప్పటికీ, అవేవీ పట్టించుకోకుండా అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే చాలామంది ఎమ్మెల్యేలు రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్నందున అధికార యంత్రాంగానికే సర్వాధికారాలు కట్టబెట్టేలా ముఖ్య మంత్రి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం బహిరంగంగా చెప్పడం లేదు కానీ అధికార పార్టీకి చెందిన సుమారు 45 మంది ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటు న్నట్లు అధినేత కేసీఆర్ సీక్రెట్ సర్వేలో తేలిందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలకు ముందు ఇతరత్రా ప్రయోజనాలు పేదలకు సకాలంలో అందాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి స్వయం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పారదర్శకంగా చేయా ల్సిన పనిని కూడా విపక్షాలు రాజకీయం చేస్తూ, ఓట్ల కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాన్ని నిలువరించేందుకు ఈ నిర్ణయం తప్పనిసరిగా మారిందని చెబుతున్నారు. కేసీఆర్ నిర్ణయం అధికారికం కాకపోవడంతో ఎమ్మెల్యేలు నోరు మెదపలేకపోతున్నారు.

## పది ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం

### అభినందన సభలో ఉపాధ్యాయులపై ప్రశంసలు

### చదువుల తల్లి సరస్వతీ ఆశీర్వాదం వల్లే సాధ్యమయ్యిందన్న మంత్రి ఐకే రెడ్డి



మంచిర్యాల బ్యూరో ( నిర్మల్), మే 11, ప్రజాపాలన: తాజాగా విడుదలైనపదవతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయంమని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రవి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ అభినందన సభ లో జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్ లతో కలిసి మంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చిన ఉపాధ్యాయుల పై ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా చదువుల తల్లి సరస్వతీ ఆశీర్వాదం, కృప వల్లే ఇంత గొప్ప ఫలితాలు రావడం సాధ్యమయ్యిందని మంత్రి పేర్కొన్నారు. వాగ్దేవి కొలవై ఉన్న నిర్మల్ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రం లోనే మొదటి స్థానం కైవసం చేసుకుని జిల్లా ను అగ్రస్థానం లో నిలిపిందని అన్నారు. నిర్మల్ జిల్లా అంచెలంచెలుగా అభివృద్ధి పదం లో ముందుకు సాగుతున్నదని , సమన్వయము తో, అందరి సహకారం తో జిల్లా ను ముందు వరసలో నిలిపిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు.జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానం నిలిచిందని ఇలాగే ప్రతీ సంవత్సరం విద్యార్థులు కష్టపడి చదివి జిల్లా కు మంచి పేరు తేవాలని అన్నారు. అంతకుముందు కేక్ కట్ చేసి , 10 జిపి ఎ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ప్రధాపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మెమంటో లు అందజేశారు.

# నల్గొండలో కృష్ణమ్మ పరుగులు

నల్గొండ, మే 12, :నల్గొండ జిల్లా వాసుల 16 ఏళ్ల కళ సాకారమైంది. ఇక బీడు భూముల్లో కృష్ణమ్మ పరుగులు పెట్టనుంది. జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైంది. మూడ్రోజుల క్రితం మె?దటి మోటర్ ట్రయల్ రన్ నిర్వహించగా.. తాజాగా రెండో మోటర్ ద్వారా ట్రయల్ రన్ పూర్తి చేశారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మోటార్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తైంది.నార్కట్‌పల్లి మండలం చౌవంపల్లిలోని పంప్‌హౌస్‌లో ఇంజినీర్లు మోటార్ల కంట్రోల్ బోర్డును స్విచ్ ఆన్ చేసి మోటార్ల ద్వారా బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌లోకి నీటిని తోడారు. మోటార్ల ట్రయల్ రన్ విజయవంతం కావడంతో నార్కట్‌పల్లి, నల్గొండ, కట్టంగూర్ మండలాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది. అలాగే జిల్లాలోని 107 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు రూపకల్పన చేశారు. ఉదయ సముద్రం రిజర్వాయర్ ద్వారా 6.70 టీఎంసీల నీటిని లిఫ్ట చేయాలని అధికారులు భావిస్తున్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు త్వరలో సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు.ఉమ్మడి ఏపీలో 2007లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి ఈ రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. రిజర్వాయర్ కింద లక్ష ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుకు డిజైన్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు, నార్కట్పల్లి, చిట్యాల, శాలిగౌరారం మండలాల్లో 65 వేల ఎకరాలకు, నల్గొండ నియోజకవర్గంలో 24 వేల ఎకరాలకు, మునుగోడులో 10,270 ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించారు.ఆ తర్వాత వివిధ కారణాల ద్వారా ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతూ వచ్చింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.699 కోట్ల పరిపాలన ఆమోదం లభించగా.. సాంకేతిక అనుమతులు రూ.535 కోట్లకు వచ్చింది. ఉమ్మడి ఏపీ, ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వాలు కలిపి ఇప్పటి వరకు సుమారు రూ.400 కోట్లు ఖర్చు పెట్టాయి. ఈ ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టులో కదలిక వచ్చింది. తాజాగా.. మెటార్ల ట్రయల్ రన్ విజయవంతం కాగా.. మరికొనని రోజుల్లో కాల్వలు నిర్మాణం పూర్తి కానుంది.

## వధువుకు పుస్తె-మట్టెల వితరణ



శంకరపట్నం మే12 ప్రజాపాలన రిపోర్టర్: మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని దళిత పేద కుటుంబం మోరే శాంతమ్మ కీ.శే (మోరే ఓగయ్య)ల కుమార్తె మమత-సిద్ధార్థల వివాహనికి బిజెపి మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు వధువుకు పుస్తె మట్టెలు అందజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సారయ్య, మొలంగూర్ శక్తి కేంద్ర ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు తుమ్మరాజు, భాస్కర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌కు సన్మానం



మంచిర్యాల టౌన్, మే 12, ప్రజాపాలన : తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో స్టేట్ 1వ ర్యాంక్ సాదించిన మంచిర్యాల జిల్లా కేంద్రం లోని జన్మభూమి నగర్ నివాసులు శ్రీరాముల రాజేశ్వరి - వెంకటేష్ ల కూతురు హరిత కు మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా ముఖేష్ గౌడ్ మాట్లాడుతు కుమారి హరిత బాగా కష్టపడి చదవడం ఆమె తల్లి తండ్రుల పూర్తి సహకారం వల్ల ఆమె ఈ విజయాన్ని సాధించగలిగింది అని కొనియాడారు.ఆమె ఉన్నత చదువు కోరకై కార్మెల్ కాన్వెంట్ స్కూల్ 92వ సంవత్సర బ్యాచ్ టీమ్ 1 స్వచ్చంద సంస్థ ద్వారా ఆర్దికంగా అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరిగం రాజారాం గజెల్లి వెంకన్న తొగరి సుదాకర్ నరెడ్ల శ్రీనివాస్ గుర్రాల శ్రీనివాస్ మాటేటి శ్రీనివాస్ మొగిలి తిరుపతి కొలపూడి ఎడ్వర్డ్ ఫర్హాత్ కౌసర్ ఐ కె పి మెస్మా అంగన్వాడీ టీచర్ ఎం విజయ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన అబ్దుల్ ఖదర్ కు ఘన సన్మానం



మంచిర్యాల టౌన్, మే 12, ప్రజాపాలన: బి ఆర్ ఎస్ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్ కే -5 గని మేనేజర్ ఏం డి అబ్దుల్ ఖదీర్ డిప్యూటీ జీఎం గా పదోన్నతి పొందడంతో ఆయన ను శుక్రవారం శాలువా తో ఘనంగా సన్మానించి,చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు డ్యూటీ వచ్చే ముందే ఒక మంచి ఆలోచనతో వ్యక్తిగత రక్షణతో ఒక పాసిటివిటి తో రావాలన్నారు అందరూ మంచిగా ఇష్టంగా ఐక్యమత్యం గా కష్టపడి బాధ్యతగా పని చేసి సింగరేణి కంపెనీని లాభాల లో నడిపించాలని అన్నారు. చేయి చేయి కలిపి రక్షణతో కూడిన ఉత్పత్తి తీసుకరావాలని కంపెనీ మంచిగుంటేనే కార్మిక కుటుంబాలు బాగుంటాయని అన్నారు. యూనియన్ నాయకులూ ఒక యూనిటీగా గని ని అన్ని విభాగాలలో ముందుంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూముల సత్య నారాయణ బైరం స్వామి శ్రీదేర్ల మల్లేష్ జాడి క్రాంతి కుమార్ చెన్నూర్ రమేష్ మోతె రవి పీ ఏ మధునయ్య సర్వేయర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పోటీలకు మైదానం పరిశీలన..: ఎంపీపీ అరిగెల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా మే 12 ప్రజాపాలన (ప్రతినిధి) : సీఎం కప్పుకు సంబంధించి మండల స్థాయిలో ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించే పోటీలకు ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా 15 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు మండల స్థాయి క్రీడాకారులలో పెద్ద ఎత్తున పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎంపీఓ ప్రసాద్, సర్పంచ్ భీమేష్, పిఈటి లు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులందరికీ వెంటనే దళిత బంధు అమలు చేయాలని ఉప్పల్లో కాంగ్రెస్ నాయకులు భారీ నిరసన ప్రదర్శన





మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) :అర్హులైన దళితులందరికీ వెంటనే దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కాలేజ్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుండి ఉప్పల్ ఎమ్మార్వో ఆఫీస్ వరకు దళిత బందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దళిత బందు నిరసన ప్రదర్శనలో వందలాదిగా ఉప్పల్ నియోజకవర్గ దళిత సోదర సోదరీమణులు పాల్గొన్నారు. దళిత బంధు అందరికీ వచ్చేవరకు దళితులారా పోరాడుదాం ఐక్యమ్ కండి, అర్హులైన దళితులందరికీ దళిత బంధు వెంటనే వర్తింప చేయాలి, దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రిని వెంటనే గద్దదించాలని అనే నినాదాలతో నిరసన ప్రదర్శన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి దళితునికి రూ10 లక్షల రూపాయలు దళిత బందు ఇస్తాను అన్నారు కానీ ఏ వాగ్దానం కూడా సరిగా అమలు చేస్తే లేదని అన్నారు. ప్రతిసారి ఎన్నికలు వచ్చినప్పుడు లేదా ఉప ఎన్నికల్లో దళితులకు మూడెకరా లాంటివి ఏవి దళిత ముఖ్యమంత్రి చేస్తానంటివి ఏమాయే మోసపూరిత వాగ్దానాలు చేసి ఇటు తెలంగాణ ప్రజానీకాన్ని అటు దళిత సోదరులను మోసం చేస్తూ పబ్బం గడిపే దగా కోరు ముఖ్యమంత్రి అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు అంటివి కానీ నియోజకవర్గంలో వంద మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చావు, కానీ అందులో కూడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అనుచరులకి చెందినవే అని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి దళిత బంధు పథకంలో ప్రజాప్రతినిధులు కమిషన్లు తిన్నారన్న మాట సిగ్గుచేటు అన్నారు. ఈ దళిత బంధు పథకంలో ప్రజాప్రతినిధుల కమిషన్లు ప్రజాప్రతినిధుల అనుచర గణం చేతివాటం ఎక్కువ అయిందన్నారు. ఈ దళిత బంధు ప్రజాప్రతినిధుల కబంధహస్తాల నుండి తీసేసి కలెక్టర్ స్థాయి అధికారులకు దళిత బంధు పంపిణీ అధికారం ఇవ్వాలన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యేకు ఇదే మా హెచ్చరిక వచ్చే దళిత బంధు పథకంలో పారిదర్శకత సక్రమంగా లేనియెడల, అర్హులైన దళితులందరికీ దళిత పథకం అందే వరకు అడుగడుగున నిన్ను ఈనియోజకవర్గంలో తిరగనియకుండా దళితులందరితో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు మేకల శివారెడ్డి, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్,హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, హబ్సిగూడ, రామంతపూర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవీన్, డివిజన్ మొహమ్మద్ రఫీ, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్ జైన్, దాసరి కృష్ణ, బుర్గుల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ జమీల బేగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, భాను గౌడ్, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, కడమంచి వెంకటేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ అడ్వైజర్ పిజి సుదర్శన్, బెల్లం శ్రీనివాస్, ఎండి రిజ్వాన్, లాజరస్, టిల్లు ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీస్ చైర్మన్ ముజీబ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయి, రాజేష్, సుధాకర్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, గోపాల్ యాదవ్, హీరాలాల్ నాయక్, జహంగీర్, చందు యాదవ్, మల్లేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ మైనారిటీస్ చైర్మన్ జహంగీర్, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ గజ్జల రాజు, కాప్రా డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు మంజుల, భారతమ్మ, లీలావతి, సుజాత నాయక్, జె శ్రీనివాస్ కొండలు ఓం ప్రకాష్ సిహెచ్ సాయిలు కే నాగేశ్వరరావు పి రాజయ్య, శ్రావణ్ కుమార్, నిమ్మ సురేందర్ రెడ్డి, రఘు గౌడ్, గ్యార కిరణ్, గొల్లూరి ప్రభాకర్, పుల్ల ప్రశాంత్, రాకేష్, సాయి రెడ్డి, యూసుఫ్, సన్నీ గౌడ్ అజయ్ పవన్, విన్ను, అరవింద్, శ్యామ్, యశ్వంత్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ మ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించిన ఐకేపీ వీవోఏలు



మంచిర్యాల టౌన్, మే 12, ప్రజాపాలన: తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం సి ఐ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు శుక్రవారం చెన్నూరు బస్టాండ్ నుండి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు ర్యాలీ అనంతరం ఏమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏ సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కుంటాల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరం అవుతాయి అనుకుంటే గ్రేడింగ్ విధానంతో పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామాల్లో మహిళలందరిని ముందుకు నడిపించడం వారికి బ్యాంకు లనుండి అప్పులు లోన్లు ఇప్పించి వారికి స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధికి తొడ్పాడే వీవోఏలు అందరు నిరుపేద ఎస్ టి ఎస్ టి బి సి మైనార్టీ కుటుంబలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. ఐకేపీ వీవోఏలు గత 26 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలను పట్టించుకొక పోవడం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలవాలని వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన వీవోఏలను సీసీ లుగా ప్రమోట్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించే విదంగా ప్రభుత్వం సమ్మె విరామింప చేయాలని లేని యెడల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం ఈ పోరాటం ద్వారా చెప్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి బోడేంకి చందు చెన్నూరు కోటపల్లి జైపూర్ భీమారం మండలాల ఐకేపీ వీవోఏ మండల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఎడిఈ సత్యనారాయణ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 12 మే ప్రజా పాలన : వికారాబాద్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మరమ్మతు పనులు కొనసాగనున్నాయని ఎడిఈ సత్యనారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ శనివారం 2023 మే 13వ తేదీన 33/11 కెవి మరమ్మత్తు పనుల వలన వికారాబాద్, సిద్దులూరు, బురాన్ పల్లి, గిరిగెట్ పల్లి, మదన్ పల్లి సబ్ స్టేషన్ లకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రతినెల రెండవ శనివారం మరమ్మత్తు పనులు జరుగునున్నాయని స్పష్టం చేశారు. కావున పట్టణ ప్రజలు రైతులు గ్రామీణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కేసుల దర్యాప్తులో నాణ్యత పాటించాలి




ఆసిఫాబాద్ జిల్లా మే12 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయి పెండింగ్ లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ను పెంపొందించి పరిష్కారం కు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులందరూ న్యాయాధికారులతో సమన్యాయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోక్స్, ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జీ సీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ, ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్నగర్ డి.ఎస్పి కరుణాకర్, సీఐలు, ఎస్సైలు డిపిఓఏఓ భక్త ప్రహ్లాద్, సిబ్బంది పాల్గొన్నారు,

## మహిళపై ఎస్సై దాడి చేయడం సరికాదు.! ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

### జమియత్ యూత్ క్లబ్ నాయకులు



అసిఫాబాద్ జిల్లా మే12 (ప్రజాపాలన, ప్రతినిధి): జగిత్యాల్ జిల్లా కేంద్రంలో మహిళపై ఎస్సై దాడి చేయడం సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జమియత్ యూత్ క్లబ్ నాయకులు షబ్బీర్, ఎండి అహ్మద్, మోఇన్ లు తెలిపారు. మహిళపై అకారణంగా దాడి చేసిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై లు గంగన్న , రాజేశ్వర్ లకు ఫిర్యాదు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నతమైన పదవిలో ఉండి ఎస్సై మహిళా అని కూడా చూడకుండా ఇలా దాడి చేయడం హేళన చేసి మాట్లాడడం సమంజసం కాదని ఎస్సై పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మున్వర్, షాహబజ్, షహబాజ్ హైదర్,జవిద్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 13, మే 2023

## ఆదాయ భద్రత కేంద్రంగా కుటుంబ వ్యవసాయం

సామాజిక, ఆర్థిక సంక్షోభాలు లేని వ్యవస్థ, యుద్దాలు, రోగాలు లేని సమాజం సాధ్యమేనని 20వ శతాబ్దపు రాజకీయ పరిణామాలు సూచిస్తున్నాయి. కార్ల్ మార్క్స్-ఫెడరిక్, ఎంజెల్స్‌ల సోషలిజం తాత్వికత పేరుతో రూపొందిన సోవియట్-సోషలిస్ట్ రిపబ్లిక్ రష్యా మొదలుపెట్టిన ప్రయాణం ఎందరినో ప్రేరేపించింది. మానవ హక్కులు, ముఖ్యంగా స్త్రీ, పురుషుల సమానత్వం సాధ్యమని రష్యా 20వ శతాబ్ది మొదటి భాగంలో ప్రపంచానికి చూపెట్టింది. చైనా వంటి అనేక దేశాల్ని ప్రభావితం చేసింది. యూరప్, అమెరికా దేశాల పెట్టుబడిదారీ వ్యవస్థల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చింది. ఫలితంగా రూపొందిందే ''అందరికే ఆహారాన్ని'' అందించగల వ్యవసాయం. 19వ శతాబ్దపు పారిశ్రామిక విప్లవాల నేపథ్యంతో మల్చబడ్డ ఈ వ్యవసాయాన్ని "హరిత విప్లవంగా" పిలిచారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా దాన్ని ప్రపంచ వ్యాపితం చేశారు.. ఆ క్రమంలో వలస దేశాల క్కూడా దాన్నీ విస్తరింపజేయడం, ఆహార కొరతను తీర్చగల సత్తా పెట్టుబడీదారీ దేశాల పారిశ్రామిక విప్లవాల వెలుగులోనే జరుగుతుందని భ్రమింపజేశారు. భారతదేశం, అలాగే అనేక ఆఫ్రికా దేశాల స్వావలంబనకు బాటలు వేసినట్లు చెప్పుకొన్నారు. వ్యవసాయ (ఆహార రంగాలకు కీలక మైన పరిశోధన, విస్తరణ కేంద్రాన్ని తమ అదుపులో నడిచేట్లుగా కొన్ని చేశాయి.. వివిధ దేశాల వ్యవసాయం హరితవిప్లవ సాంకేతికాల నేపథ్యంలోకి మారేట్లుగా అమెరికా, ఐరోపా దేశాల తమ మార్కెట్ వ్యవస్థలను మల్చుకున్నాయి. దాదాపు ఐదారు దశాబ్దాల పాటు ఈ వరవడి కొనసాగింది. అయితే 1980-85 నుండి రూపొందిన రాజకీయార్థిక మార్పులు, ముఖ్యంగా'' సోవియట్ యూనియన్'' విచ్చిన్నం చైనా ఆర్థిక తాత్వికతల మార్పు, పర్యావరణరీత్యా ముందుకొచ్చిన సంక్షోభాలు. ప్రపంచాన్ని మలుపుతిప్పాయి. హరిత విప్లవం తెచ్చిన ఉత్పత్తి పెరుగుదల ఆహారాన్ని అందరికీ అందుబాటులోకి తేలేకపోయింది. అనేక ఆసియా, ఆఫ్రికాదేశాల ప్రజలు ఆహార అవసరాన్ని అందుకోలేక పోయింది. దానికి నిదర్శనమే 'సహస్రాబ్ది లక్ష్యాలు రూపొందటం. వివిధ దేశాలకు ఐక్యరాజ్యసమితి కాలపరిమితి విధించి తమ దేశ ప్రజలందరికీ ఆహారం అందుబాటులోకి తేవాలని చెప్పటం, 2015 నాటికి అది సాధ్యపరచాలని హెచ్చరించింది. అయినా చాలాదేశాలు ఆ లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. అందులో భారతదేశం కూడా ఒకటి. హరిత విప్లవాన్ని సాధిచి తమ ఆహార ఉత్పత్తుల్ని ఐదారు రేట్లు పెంచుకోగలిగిన భారతదేశం ఇదెందుకు సాధించలేకపోయింది. పైగా హరిత విప్లవాన్ని ఆబగా అందుకొన్న అనేక రాష్ట్రాల్లో వ్యవసాయానికి కీలకమైన రైతులు ఆత్మహత్యలు, వలసలతో "వ్యవసాయ సంక్షోభాన్ని" బయటపెట్టారు. భారతదేశ హరిత విప్లవానికి వైతాళికులుగా పేర్కొనబడ్డ అనేకమంది శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక ఉద్యమకారులు ఈ అంశాన్ని గత 3-4 దశాబ్దాలుగా చర్చిస్తున్నారు. అనేకమంది నిపుణులతో కమీషన్లు నడిచాయి. ఆ నేపథ్యంలో రూపొందిందే "జాతీయ రైతు కమిషన్" . దానికి నేతృత్వం వహించి ప్రొ. ఎం.ఎస్. స్వామినాథన్ దశాబ్దం క్రితమే '' ఆదాయ భద్రత '' కేంద్రంగా నడిచే కుటుంబ వ్యవసాయమే దానికి పరిష్కారమని సూచించారు. అయినా ప్రభుత్వాల వరవడి మారలేదు. పైగా పెట్టుబడిదారీ దేశాల నమూనాను అనుసరింపజేసే ఆర్థిక సంస్కరణల్ని ప్రవేశ పెడుతూనే ఉన్నాయి. కుంటుతూ నడిచే కుటుంబ వ్యవసాయాన్ని కూల్చితే తప్ప ఈ సంక్షోభం తీరదని చెప్పకుండా చెప్తున్నారు. వ్యవసాయం వ్యాపారంగా మారాలని వృత్తిగా నిలబడే దశపోయిందనీ , అదే అమెరికా, ఐరోపాలు నిరూపించాయని నమ్మ బలుకుతున్నారు. ఇదెంత వరకు సమంజసం? హేతు బద్ధమైన అవగాహనా ?ఆ మధ్య ప్రపంచ బ్యాంక్ నిపుణుల సంఘం అప్రయత్నంగా ఒక వాస్తవాన్ని బయటపెట్టాల్సి వచ్చింది. దాని ప్రకారం ప్రసుత్త ప్రపంచ సంక్షోభ దశలో ఆకలిని, పౌష్టికాహార లోపాన్ని, దారిద్రాన్ని సహజ వనరుల పతనాన్ని, పర్యావరణ విచ్చేదనాన్ని, ఉగ్రవాద వరవడిని ఆపగలిగేది ఒక్క వ్యవసాయ అభివృద్ధి మాత్రమే. కారణం ప్రపంచంలో అధిక జనాభా దేశాలు ఇప్పటికీ వ్యవసాయాభివృద్ధి కేంద్రంగా నడుస్తున్నాయి. అందులో ఎక్కువ దేశాలు కుటుంబ వ్యవసాయ వృత్తి (వ్యాపారం) మీద ఆధారపడుతున్నాయి. అయితే వ్యవసాయ (ఆహార ఉత్పత్తి) అభివృద్ధి రైతు (అసలైన సాగుదారు) అభివృద్ధితో ముడిపడి ఉంది. కార్పొరేట్ సంస్థల కొమ్ముకాసే ప్రభుత్వాలు ప్రపంచ మార్కెట్ వ్యవస్థలు ఈ విషయాన్ని గుర్తించ నిరాకరిస్తున్నాయి. పైగా ప్రజలను మభ్యపెట్టే 'సుస్థిర వ్యవసాయం', 'నిరంతర హరిత విప్లవం', 'ప్రకృతి వ్యవసాయం', 'సేంద్రీయ వ్యవసాయం', 'మిద్దెతోట వ్యవసాయం', 'మరో హరిత విప్లవం' వంటి నినాదాలతో తరచూ పొద్దు పుచ్చుతున్నాయి, మభ్య పెడుతున్నాయి. ' 'దాతృత్వ పెట్టుబడిదారుల ఉచ్చులో పడ్డాయి. వ్యవసాయ పరిజ్ఞానం, అభివృద్ధి అధ్యయన సంస్థ అంతర్జాతీయ స్థాయిలో (ఐఎఎస్‌డి) ఈ శతాబ్ధి ప్రారంభంలో తమ అధ్యయనాన్ని వెలువరించింది. దాని ప్రకారం వనరుల రక్షణ, సుస్థిరత మనుగడ, చిన్న, సన్నకారు రైతుల 'కుటుంబ వ్యవసాయం' ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. ఆధునిక యంత్రాలు, రసాయనాల మీద నడిచే పెద్ద కమతాల సేద్యం, సుస్థిరత, వనరుల రక్షణను కాపాడలేదు. పైగా అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా వంటి దేశాల పెద్ద భూ కమతాల సేద్యంలో ఒక కిలో కాలరీస్ ఆహార ఉత్పత్తి 10-20 కిలో కాలరీస్ శక్తిని (ఇంధనాన్ని కొత్త రసాయనాన్ని, విత్తనాల్ని) వాడటం జరుగుతున్నది. అదే కుటుంబ వ్యవసాయ కమతాల ద్వారా ఒక కిలో కాలరీస్ శక్తి ద్వారా 4-10 కిలో కాలరీస్ ఆహార ఉత్పత్తి జరుగుతున్నది. పైగా పెద్ద భూకమతాల కంపెనీలు ప్రభుత్వ రాయితీల సహాయాన్ని అతిగా పొందుతున్నారని తేలింది. (ప్రొ. రాజేశ్వరి ఎస్. రైనా, 2009 క్రోడీకరణ). ఈ నేపథ్యంలో రూపొందిన ప్రపంచ ఆహార వ్యవసాయ నివేదికలు, క్యూబా వంటి చిన్న దేశం కుటుంబ వ్యవసాయ నిర్వహణ ద్వారా వనరుల రక్షణ కేంద్రంగా ఏ విధంగా ముందుకు పోతుందో తెలియ జేస్తున్నాయి. జాతీయ రైతు కమిషన్ ముఖ్య సిఫార్సులు కుటుంబ వ్యవసాయానికి ఆదాయ - భద్రత ఎంత ముఖ్యమో వివరించింది. తక్కువ సమయంలో ఎక్కువ ఆహార ఉత్పత్తి అనే అవగాహన నష్టకరమని అనేక దేశాల్లో తేలింది. ముఖ్యంగా వనరులకు పరిమితులున్న దేశంలో 'ఉత్పత్తిదారులు' ప్రతికూలతలోకి నెట్టబడతారని పంజాబ్, ఆంధ్రప్రదేశ్ వంటి భారతదేశ రాష్ట్రాల్లో వేగంగా బయటకొచ్చింది. ప్రారంభదశలో లభించిన ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ మౌళిక సూత్రాలన్నీ తిలోదకానికి దారితీయటం పర్యావరణ పరంగానూ, ఆర్థికంగానూ నష్టకరమని హరిత విప్లవం నిరూపించింది. "కుటుంబ వ్యవసాయం" బదులుగా కంపెనీ వ్యవసాయం మంచిదనే భ్రమలోకి సమాజాన్ని నెట్టింది. వ్యవసాయేతర వృత్తి ముఖ్యంగా ప్రభుత్వ లేక కంపెనీల ద్వారా, నిర్దేశించబడే వ్యాపకం (ఉద్యోగం) ఆదాయ భద్రతనిస్తుందనే ధోరణి ప్రబలింది. వనరుల వాడకంలో పున్ణనిర్మాణంలో పూర్తి విచక్షణా రహితమైన ధోరణి ప్రబలింది.

# అటవీ చట్ట సవరణ - గిరిజనులపై మరో దాడి



ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల జోక్యాన్ని అధికార పార్టీ అడ్డుకోవడమే కాదు, తాను కోరుకున్న బిల్లులను ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకుంది. అటవీ సంరక్షణ చట్టం (ఎఫ్‌సిఎ)-1980 సవరణ బిల్లు విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరించింది. పార్లమెంటరీ సాంప్రదాయాలను, నిబంధనలను బిజెపి ప్రభుత్వం ఎలా బుల్డోజ్ చేస్తున్నదీ తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ.

ఈ బిల్లు ఆందోళన కలిగిస్తున్నది. తమ ప్రాంతంలో చేపట్టే ఏ ప్రాజెక్టుకైనా ఆయా గ్రామ సభల ఆమోదం లేకుండా చేపట్టరాదన్నది రాజ్యాంగం ప్రసాదించిన చట్టబద్ధ హక్కు. ఆ హక్కును కాలరాసేందుకు ఎం.ఒ.ఇ.ఎఫ్.సి.సి ద్వారా ఎఫ్‌సిఎ రూల్స్-2003 సవరణలను మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఎంఒఇఎఫ్‌సిసిలో అత్యంత అభ్యంతరకరమైన నిబంధనలు అనేకం ఉన్నాయి. అటవీ భూములను ఇతర అవసరాల కోసం యథేచ్ఛగా మళ్లించేందుకు అడ్డుగా ఉన్న నిబంధనలకు తూట్లు పొడిచింది. సంరక్షణ ముసుగులో అడవులను ప్రైవేట్‌పరం చేయడం, వాటి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కుదించి, కేంద్రానికి మరిన్ని అధికారాలను దఖలు పరిచేలా చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. అడవులను వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగించేందుకు, ప్రైవేటు తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఈ అటవీకరణ పథకాన్ని ముందుకు తెచ్చారు. ఈ చట్ట సవరణలను సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు ఒక మెమోరాండాన్ని సమర్పించింది. రాజ్యసభ సభ్యుడు ఎలమరం కరీం ఈ ప్రతిపాదిత సవరణలను రద్దుచేయాలని కోరుతూ సభలో చట్టబద్ధ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని అనుమతించినప్పటికీ చర్చకు అవకాశమివ్వలేదు. ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు.

**ఎవరి 'ఆర్థిక అవసరాల' కోసం..?**

ఈ బిల్లు ముందుమాటలో 'ఆర్థిక అవసరాలు' ప్రస్తావన ఉంది. 'అడవుల పరిరక్షణా నిర్వహణ, అడవుల పునరుద్ధరణ, పర్యావరణ రక్షణను కొనసాగించటం, అడవుల సాంస్కృతిక, సాంప్రదాయ విలువలను నిలబెట్టేందుకు అవసరమైన చట్టబద్ధ నిబంధనలను సమకూర్చుకోవాలి.'' ఇదే బిల్లు సారాంశం. ఇంతకీ ఎవరి ఆర్థిక అవసరాలు నెరవేర్చాలి? ఈ పేరుతో ప్రతిపాదిత సవరణల ద్వారా ప్రభుత్వం ప్రాజెక్టుల జాబితాను విస్తరిస్తున్నది. అటవీ రక్షణ చట్టం నియంత్రణ చట్టానికి అనుగుణంగా మినహాయించిన భూముల జాబితాను కూడా పెంచుతున్నది. 2008-2009 మధ్య కాలంలో, 2.53 లక్షల హెక్టార్ల అటవీ భూమిని ప్రాజెక్టుల కోసం మళ్లించడం జరిగిందని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఆ మళ్లింపును చట్టబద్ధం చేయటమే ఈ బిల్లు ఉద్దేశ్యం.

**ఎఫ్ఆర్ఎ, పెసా (పిఇఎస్ఎ) ప్రస్తావనే లేదు.**

గిరిజన ప్రజానీకం, సాంప్రదాయ అటవీ వాసుల రక్షణకు ఉద్దేశించిన ఇతర చట్టాలు, రాజ్యాంగబద్ధ గ్యారంటీలు వున్నాయి. అయితే ఇవేవీ ఆ బిల్లులో ప్రస్తావనకు రాలేదు. బిల్లు ముందుమాట ఇలా ప్రస్తావిస్తున్నది: 'అడవిపై ఆధారపడిన ప్రజానీకం పురోభివృద్ధితోపాటు, అటవీ ఆధారిత ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రయోజనాలను మెరుగుపరచాలి.'' సవరణల బిల్లు మూలంలో దీని ఊసే లేదు. ''సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు, జీవన పరిస్థితుల అభివృద్ధి''కి ఆ చట్టాలు హామీనిస్తున్నాయి. ఈ బిల్లు ఆ చట్టాల ఉల్లంఘనకు దారి తీస్తుంది.

**మినహాయింపుల ద్వారా సరళీకరణ**

మినహాయింపు అంటే... ప్రాజెక్టులకు ఆటోమాటిక్‌గా అనుమతులు మంజూరు చేయటం. అందుకు 'పర్యావరణ ప్రభావాలపై అంచనాలు, అటవీ హక్కుల చట్టం', ఎఫ్ఆర్ఎ, పెసా, డబ్ల్యు.ఎల్.పి.ఎ (2006 సంరణలతో)లతో నిమిత్తం లేకుండా సదరు అనుమతులను ఇవ్వాలి. కానీ, ఆయా ప్రాంతాల్లో ఏ ప్రాజెక్టుకైనా గ్రామ సభల అనుమతి తప్పనిసరిగా అవసరమని పై చట్టాలు నిర్దేశిస్తున్నాయి.

ఏ భూములకు, ఏ తరహా ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వాలన్న వివరాలను క్లాజు 1ఎ (1), (2) లలో వివరంగా పొందుపరిచారు. (1)లో, 1996కి ముందు ప్రారంభించిన ప్రాజెక్టులకు, అన్ని అటవీ భూముల మళ్లింపులకు చట్టం నుండి మినహాయింపులిచ్చారు. చాలా ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్రాజెక్టులన్నింటికీ ఈ మినహాయింపు వర్తిస్తుందన్న తార్కిక వాదనలకు ఇది దారితీయవచ్చు. వాస్తవానికి, అటవీ హక్కుల చట్టం ఆమోదం పొందాక అలాంటి భూమి అంతా అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) పరిధిలోకి వచ్చింది. ఆదివాసీలు, ఇతర సాంప్రదాయ అటవీ వాసులందరి హక్కులు పరిరక్షిస్తున్నాయి. 1996కి ముందరి ప్రాజెక్టులకు ఉన్నాయని చెప్పబడుతున్న హక్కులను ఎఫ్ఆర్ఎ ఇప్పటికీ గుర్తించటం లేదు. అందుకు అనేక ఉదాహరణలను పేర్కొనవచ్చు. ఎఫ్ఆర్ఎ, ఎఫ్‌సిఎల పరిధి నుండి అలాంటి ప్రాజెక్టులను తొలగించేందుకు ప్రస్తుత సవరణ బిల్లు 'అడవి'ని పునర్నిర్వచించేందుకు పూనుకుంది. అలాంటి ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వటమంటే, భూ హక్కును కోల్పోతున్న బాధితుల ప్రస్తావన లేకుండానే, 'భూమి వినియోగం' ఆటోమాటిక్‌గా మారిపోతుందని అర్థం.

సెక్షన్ (2)లో.. పలు విభాగాల అటవీ భూమి మినహాయించబడింది. దానితో అటవీ భూమిలో పెద్ద భాగం ప్రభావితమౌతుంది. తద్వారా ఆదివాసులు, ఇతర అటవీ వాసుల హక్కులను పెకలించి వేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఉదాహరణకు, సరిహద్దుల నుండి 100 కిలోమీటర్ల వరకూ అటవీ భూమి ఎఫ్‌సిఎ ఆంక్షల నుండి మినహాయించారు. 13 లక్షల చదరపు కి.మీ (సుమారు 40 శాతం) భూ విస్తీర్ణంలో గణనీయమైన భాగం అటవీ భూమి నుంచి మినహాయింపు ఉందని పలువురు పరిసరాల పరిశీలనా శాస్త్రజ్ఞులు (ఎకాలజిస్టు), నిపుణుల అంచనా. ఈ మినహాయింపులన్నీ వ్యూహాత్మకమైన 'జాతీయ ప్రాధాన్యతగల ప్రాజెక్టులు' లేదా 'రక్షణ సంబంధిత ప్రాజెక్టులు'' లేదా ''ప్రజా వినిమయ ప్రాజెక్టులు'' కోసమే. ఈ నిబంధన చట్టం నిషేధించని ఏ పనినైనా చేసేందుకు ట్రస్టీలకు అధికారం ఇస్తుంది. దాన్ని అడ్డం పెట్టుకుని మినహాయింపులకు అర్థమైన దేన్నైనా, ప్రతి దాన్నీ ప్రైవేట్ ప్రాజెక్టులు తమ వశం చేసుకుంటాయి. అంతేగాక, 'జాతీయ ప్రాధాన్యత' లేదా 'ప్రజా ప్రయోజనం' వంటి పదాలు ప్రభుత్వ యాజమాన్యానికి మాత్రమే సూచికలు కావు. అందుకు భిన్నంగా, అవి కార్పొరేట్ల యాజమాన్యంలోని ప్రైవేటు సంస్థలకు కూడా వర్తిస్తాయి. రక్షణ రంగంతో సహా వ్యూహాత్మక రంగాలను వీటి పరం చేయాలన్నది ప్రభుత్వ విధానం. దాని ఉప సిద్ధాంతంగానే, ఎఫ్‌సిఎ ఆంక్షల పరిధిలో మినహాయింపులను ప్రతిపాదించారు. ప్రైవేటు పెట్టుబడికి ప్రోత్సాహకాల రూపంలోనే ఈ మినహాయింపులున్నాయి. ఈ మినహాయింపులు, అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలన్నింటినీ ఉల్లఘిస్తున్నాయి. అవి అటవీ వాసులు ప్రధానంగా ఆదివాసీల హక్కులు, జీవనాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఈ మినహాయింపులు 'అడవిలో చెట్లు తొలగించినచోట తిరిగి చెట్లు నాటే (రిఫారెస్టేషన్) ప్రాంతాన్ని (ప్రభుత్వ భూమి లేదా ప్రభుత్వ రికార్డుల్లోని భూమి) నిర్దిష్టంగా పేర్కొనలేదు. ఆ నిబంధన ప్రైవేటు అడవులకు ఉన్నత స్థానం కల్పించేందుకే ఉద్దేశించబడిందనేది స్పష్టం.నమోదయ్యాయి. వాటిలో అనేక జిల్లాలు సంపద్వంతమైన ఖనిజాలు, నీటి వనరులకు కూడా నెలవుగా ఉన్నాయి.

## భరతమాత సిగ్గు పడుతోంది

ఆత్మగౌరవాన్ని ఆత్మాభిమానాన్ని
నిస్సిగ్గుతో పక్కకు నెట్టి
కామాంధుడి కోర్కెలు గుర్రమెక్కితే ...
నా పతకాలకి తొడిగే కనకం
శునక చేష్ట బుద్ధులకు అట్టుడికి
పాప పంకిలంతో మలినమైపోతుంది
ఒకప్పుడు విజయగర్వంతో ఉప్పొంగిన
ఈ జాతి జాతీయ పతాకం
నిజంగా సిగ్గుపడి తలదించుకోదా?

మల్ల యుద్ధంలో
ప్రపంచాన్ని ఓడించి
విశ్వవిజేతగా నిలిపినపుడు
ఈ మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుంటే
మమ్మల్ని యోధానుయోధురాలిగా
కీర్తించిన వాణ్ణి ఒక్కసారి ఈడ్చుకురండి
గౌరవానికి గౌను తొడిగి మరీ
ఈ క్రీడా పుత్రికను విజయ పతాకంతో
వినువీధుల్లో ఊరేగించారు
టపాసులు కాల్చి మరీ
స్వాగత సత్కారాలూ సన్మానాలూ
సంబరాలూ చేసినవాళ్ళని
ఒక్కసారి మా ముందుకి తీసుకురండి

ఒంటి చేతులతో
బంగారు పతకాన్ని తెచ్చి
భరతమాత మెడలో అలంకరించిన
ఈ పోరాట మల్ల యోధినులు



భరతగడ్డపై పుట్టిన మట్టిలో మాణిక్యాలు

కటిక నేలపై కఠోర దీక్ష చేస్తున్న చోటే
వాణ్ణి ఒక దోషిగా నిలబెట్టండి
లేదంటే ఒకప్పుడు
సగర్వంతో తలెత్తిన చోటే
ఇప్పుడు గర్వభంగమై
ఈ లోకం సిగ్గు పడుతుంది!

**- రెడ్డి శంకరరావు**

## ప్యాసింజర్ ఆటో



అణగారిన వర్గాల ఐరావతం
బతుకు పోరుకు తోటి బాటసారి
అంటూ ముట్టూ తెలియని ఆదర్శవాది
సమానత్వం పాటించే సామ్యవాది
పల్లె జీవుల పవిత్ర బతుకు సారథి

నలుగురైదుగురు కెపాసిటైనా
పదైదు మందిని పట్టక కుక్కినా
కిక్కురుమనకుండా నక్కినట్టుంటది
ఎక్కితే ఇంకొక్కరికి చోటుందంటది
బతుకు జీవుడా అంటూ
బాధపడక ముందుకు సాగుతుంటది
ఆపద వస్తే అంబులెన్స్ అవుతది
గతుకుల రోడ్డుపై ఉక్కు గుర్రమైతది

పట్టని నడుమును పట్టిస్తది
పట్టిన నడుమును విడిపిస్తది
పంట పొలమోనికి నేస్తమైతది
పండిన పంటకు అంగడైతది
అలసిన దేహాలకు ఆసరైతది
అమాసపున్నానికి అలిగి ఆగిపోతుంది
ఆయిల్ గ్రీస్ పెడితే లేసి పరుగు తీస్తది

అతుకుల బతుకుకు ఆదేరవైతది
ఆదరించిన యజమానికి
ఆస్తులు కూడబెట్టకున్నా?
ఆకలి తీర్చే అన్నమైతది!

**- డా.ఎడ్ల కల్లేశ్,**

## నిరుద్యోగ మార్చ్ లకు బ్రేక్ లు

హైదరాబాద్, మే 12, :తెలంగాణ బీజేపీ నిరుద్యోగ మార్చ్‌కు ఏమైంది? కార్యక్రమాన్ని ప్రకటించి నెల రోజులు గడిచినా? కేవలం రెండు జిల్లాల్లోనే జరగడాన్ని ఎలా చూడాలి? అగ్ర నాయకత్వం పిలుపంటే? జిల్లాల్లోని స్థానిక నేతలకు లెక్క లేదా? లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అసలు తెలంగాణ కమలదళం మనసులో ఏముంది? లెట్స్‌వాచ్.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని, నష్టపోయిన అభ్యర్థులకు తలో లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది తెలంగాణ బీజేపీ. ఇదే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. అందులో భాగంగా? ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించాలని డిసైడ్ అయింది. ఆ విషయాన్ని ప్రకటించి నెల రోజులు దాటింది. ఏప్రిల్ మొదటి వారంలో కార్యక్రమం నిర్వహించాలని అనుకున్నారు. కానీ?ఇంతవరకు జరగలేదు. వివిధ కారణాలతో ఆలస్యం అవుతోందని పార్టీ నేతలు చెబుతున్నా?ఫలానా కారణం అన్నది ఎవరికీ క్లారిటీ లేదట. అసలు ఆ క్లారిటీ ఇచ్చే నాయకులే కరవయ్యారట.ముందు అనుకున్న ప్రకారం ఏప్రిల్‌లో కేవలం రెండంటే రెండే? ఉమ్మడి వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కార్యక్రమాలు జరిగాయి. మరి ఆ మిగతా 8 ఉమ్మడి జిల్లాల సంగతి ఏంటంటే మాత్రం ఎవరి దగ్గరా ఆన్సర్ లేదు. స్థానిక నేతల మధ్య సమన్వయం లేక పోవడం, పార్టీ వరుస కార్యక్రమాలు ఇవ్వడంతో ఊపిరి సలపని పనిలో ఉన్నారట. అదే టైంలో ఇంత పెద్ద ప్రోగ్రాం నిర్వహణ పై జంకుతున్నారట జిల్లాల బీజేపీ నాయకులు. పైగా ఒకదాని వెంబడి ఒకటిగా?కార్యక్రమాలు ఇవ్వడం మీదా విసుక్కుంటున్నారట. అన్నిటికీ మించి ఆర్థిక భారాన్ని మోయడానికి ఎక్కువ మంది సిద్ధంగా లేరన్నది అంతర్గతంగా అనుకుంటున్న మాట. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో చేతి చమురు వదిలించుకోవడం ఎందుకన్నది ఎక్కువ మంది ఆలోచనగా ఉందట. ఇవన్నీ కలగలిపి నిరుద్యోగ మార్చ్ నిర్వహణపై ఆసక్తి కనబరచడం లేదట ఎక్కువ మంది నాయకులు.అదిగో.. ఇగిదో అనుకునే లోపే? కర్ణాటక ఎన్నికలు రావడం, రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలు కూడా అక్కడ ప్రచారంలో పాల్గొనడంతో ఆ ప్రభావం కూడా నిరుద్యోగమార్చ్‌లపై పడిందట. పార్టీ కేంద్ర నాయకత్వం కూడా కర్నాటక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నందున ముందు వాటి మీద దృష్టిపెట్టి? మీ సంగతి తర్వాత చూసుకోండని చెప్పిందట. అసలు దగ్గరి నుంచే ఆ మాత్రం వెసులుబాటు వచ్చిన తర్వాత ఇక తగ్గడం ఎందుకన్నట్టు ప్రస్తుతానికి నిరుద్యోగ మార్చ్‌ను అటకెక్కించారట తెలంగాణ బీజేపీ నేతలు. ఈ నెల 10తో కర్నాటక ఎన్నికలు ముగుస్తాయి కాబట్టి?తర్వాత సంగారెడ్డిలో కార్యక్రమం ఉంటుందని అంటున్నారు కొందరు నేతలు. చూడాలి? అది ఎంతవరకు అమలవుతుందో. మొత్తంగా పార్టీ అగ్రనాయకత్వం ఇస్తున్న వరుస ప్రోగ్రామ్స్‌తో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామన్నది తెలంగాణ బీజేపీ నేతల మనోగతంగా ఉంది.

# ఐక్యత ఎండమావేనా...?



కర్నాటక ఎన్నికల్లో విపక్షాలు ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా సాగుతున్నారు. విపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్న కెసిఆర్, బీహార్ సిఎం నితీశ్ కుమార్, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లెఫ్ట్ నేతలు ఎవరూ కూడా ఇక్కడ బిజెపిని ఓడించేందుకు కలసికట్టుగా పోరాడుదామన్న సంకల్పాన్ని ప్రకటించలేదు. అంతకు ముందు జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఇదే తీరు కొనసాగింది. వె?డీ, బీజేపీ కోరుకుంటున్న విధంగానే విపక్షాలు ఐక్యతకు దూరంగా ఉంటూ ప్రజలకు అదే సంకేతాన్ని యిస్తున్నాయి.అంతెందుకు ఢిల్లీ కేంద్రంగా మహిళా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా వారికి అండగా నిలిచి పోరాడాలన్న కనీస జ్ఞానం కూడా విపక్షాల్లో లోపించింది. ఈ ఒక్క విషయం చాలు బిజెపిని నిలదీయడానికి కానీ సమస్యలపై పోరాడేందుకు కానీ విపక్షాలకు చిత్తశుద్ధి కొరవడిందని జనం భావించడానికి. ఏదో వెళ్లామా అంటే వెళ్లామన్న తీరులో కొందరు వెళ్లి రెజ్లర్లకు మద్దతు ప్రకటించారే తప్ప జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారత్ కీర్తి పతాకను రెపరెపలాడించిన కుస్తీ వీరులకు అండగా ఉద్యమించడంలో మాత్రం పూర్తిగా విస్మరించారు. రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై లాఠీ ఝుళిపించారు. పోలీసులు తప్ప తాగి విర్రవీగారని రెజ్లర్లు ఆరోపిస్తుండగా.. బీజేపీ వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిం దంటూ విపక్షాలు దుమ్మెత్తి పోశాయి. ఢిల్లీ మహిళా కమిషన్ కూడా ఈ ఘటనపై సీరియస్ అయ్యింది.రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ మైనర్ సహా.. పలువురు మహిళా రెజ్లర్లు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఏప్రిల్ 23 నుంచి వారు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారు. వారికి దిగ్గజ కుస్తీవీరులు, మాజీ రెజ్లర్లు మద్దతు ప్రకటిస్తూ ఆందోళనలో పాల్గొంటున్నారు. అయినా ఆ బిజెపి ఎంపిపై చర్య తీసుకోవాలని, మహిళా రెజ్లర్లకు మద్దతుగా ఉమ్మడిగా పోరాడాలన్న చలనం విపక్షాల్లో కానరావడం లేదు. ఈ విషయాన్ని అంతా కలసి మహిళా రాష్ట్రపతి ముందుకు తీసుకుని వెళ్లవచ్చు. నిజానిజాలను విచారించాలని కోరవచ్చు. బిజెపి ఎంపిపై చర్యలకు గట్టిగా పట్టుబట్టే అవకాశం ఉన్నా.. విపక్ష పార్టీలు పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదు. మహిళా రెజ్లర్లకు అండగా పోరాడాలన్న కనీస నైతికతను కూడా మహిళా ఎంపిలు కనబర్చడం లేదు. ఎందుకంటే వారికి రాజకీయాలను మించిన సమస్య మరోటి లేదు కనుక..కర్నాటకలో బిజెపి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందని చెబుతున్నా విపక్ష నేతలు కలసి పని చేయడానికి ముందుకు రాలేదు. కర్నాటకలో కాంగ్రెస్, జెడిఎస్ ఎవరికి వారే అన్నట్లుగా పోటీ చేస్తున్నారు. ఇదే ఇప్పుడు బిజెపికి కలసివచ్చేదిగా ఉంది. అక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తున్నా...కర్నాటకలో నేతలు అవినీతి లో కూరుకుపోయారు. బిజెపి అవినీతిని ఎలుగెత్తాల్సిన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ చేయడం లేదు. ఎందుకంటే అవినీతిలో అన్ని పార్టీల నేతలదీ ఒకటే దారి. మరోవైపు జాతీయ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషించడాన్ని పలు ప్రాంతీయ పార్టీలు అంగీకరించే పరిస్థితిలో లేవు. అయితే కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో రాజీ ధోరణి అవలంబించడానికి సిద్ధంగానే ఉంది. కాంగ్రెస్, బీజేపీలకు సమదూరం అంటూ కేసీఆర్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ వంటివారు ప్రకటిస్తూనే ఉన్నారు. రాహుల్ గాంధీకి సంఘీభావం తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ మూడు పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ పరిస్థితుల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావాలంటే జయప్రకాశ్ లాంటి అనుసంధానకర్త కావాలి. అంత నిజాయితీగా ఉండి విపక్షాలను నడిపించే వ్యక్తి ఎవరూ లేరు. ఎందుకంటే ఐక్యత కోరుకుంటున్న వారంతా ప్రధాని పదవిని కోరుకుంటున్న వారే. కర్నాటలో కూడా కుమారస్వామి, సిద్దరామయ్య, డికె శివకుమార్ తదితరులంతా సిఎం పదవిపై కన్నేసిన వారే. అందుకే విపక్షాల ఐక్యత అన్నది ఎండమావిగా మారుతోంది. నిజానికి కాంగ్రెస్ లేకుండా ప్రతిపక్షాల ఐక్యత సాధ్యం కాదు. ఆ విషయం అన్ని పార్టీలకు తెలుసు. అన్ని పార్టీలు కూడా కాంగ్రెస్ మద్దతుతో ప్రధాని గద్దెపై ఒక్కసారయినా ఎక్కాలని చూస్తున్నవే. ఇలా చేసే చరణ్ సింగ్, చంద్రశేఖర్, విపిసింగ్ లాంటి వారు ప్రధాని పదవిని అధిష్టించినా..దేశాన్ని పాలించే సత్తా లేదని నిరూపిం చుకున్నారు. ఒకవేళ కలిసినట్టు కనిపించినా ప్రస్తుతం వె?డీ నాయక్తంలో ఉన్న బీజేపీని దీటుగా ఎదుర్కొనే పరిస్థితి కానరావడం లేదు.కాంగ్రెస్ పార్టీ కూడా నిస్వార్థంగా పోరాడాలన్న సంకల్పాన్ని మరింత గట్టిగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. గాంధీ నెహ్రూకుటుంబం బయటి వ్యక్తిని పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ద్వారా కాంగ్రెస్ ఒక అడుగు వేసింది. దానిని అందిపుచ్చుకుని బీజేపీయేతర పార్టీలు అడుగు కలపాల్సిన, కదపాల్సిన అవసరం ఉంది. అది జరగనంత వరకూ విపక్షాల ఐక్యత ఎండమావిగానే ఉంటుంది.

## మత మార్పిడులే టార్గెట్..

(మొదటి పేజీ తరువాయి)

తీమ్రా యాప్ ల ద్వారా సందేశాలు పంపడడం.. ఆ తర్వాత తాను నడుపుతున్న కీ ఆఫ్ రైట్ పాత్ యూట్యూబ్ చానల్ ప్రసంగాలు వినిపిస్తూ క్రమంగా మతమార్పిడులు చేయించడమే టాస్క్ గా పెట్టుకున్నాడు. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులనే టార్గెట్ గా పెట్టుకొని మతమార్పిడులు చేయించినట్టు సమాచారం. భోపాల్ టెర్రర్ లింక్స్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రవాద సంస్థ 'హిజ్బ్ ఉత్ తహ్రీర్'ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మతమార్పిడులకు ప్లాన్ చేసినట్లు ఏటీఎస్ ఇన్వెస్టిగేషన్‌లో బయటపడింది. డార్క్‌వెబ్,కీ ఆఫ్ రైట్ పాత్ పేరుతో యూట్యూబ్ ఛానల్, తీమ్రా,రాకెట్ చాట్ యాప్స్‌తో యువతను ట్రాప్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా మత మార్పిడులకే మహ్మద్ సలీం అలియాస్ సౌరభ్ రాజ్ వైద్య మాడ్యూల్ ఏర్పాటు చేశారు. ఈ మాడ్యూల్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల యువతను టార్గెట్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న యువతను ఆకర్షించేలా ప్లాన్ చేశారు. కీ ఆఫ్ రైట్ పాత్ పేరిట ఓ యూట్యూబ్ చానల్ ఏర్పాటు చేసి అందులో ప్రసంగాలు పెట్టి షేర్ చేసేవారు.

2005లో ఇస్లాం వైపు ఆకర్షితుడై..

భోపాల్‌కు చెందిన సౌరభ్ రాజ్2005 నుంచే ఇస్లాం వైపు ఆకర్షితుడయ్యాడు. ఇస్లాం సాహిత్యం,డార్క్‌వెబ్‌లో ఉగ్రవాద సంస్థల ప్రేరేపిత ప్రసంగాలను ఎక్కువగా చూసేవాడు. ప్రతి రోజూ ఇంట్లో నమాజ్ చేస్తుండేవాడు. ఫ్రెండ్స్,బంధువుల కుటుంబ సభ్యులకు ఇస్లామ్ గురించి వివరించేవాడు. ఈ క్రమంలోనే పెద్దలు కుదిర్చిన సంబంధంతో ఓ హిందూ యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆమెతో మత మార్పిడి చేసేందుకు యత్నించగా ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడి విడిపోయారు. తరువాత మరో యువతిని పెళ్లి చేసుకుని మతం మార్చే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఆ తరువాత 2009లో మాన్సీ అగర్వాల్ అనే యువతిని వివాహం చేసుకున్నాడు.

భార్యను కూడా మతంమార్చాడు

మాన్సీ అగర్వాల్‌కు కూడ సౌరభ్ రాజ్ ప్రవర్తనపై అనుమానం వచ్చింది. ఇంట్లో నమాజ్ చేయడం ఇస్లాం సాహిత్యంపై ప్రశ్నించింది. ఈ క్రమంలోనే 2010లో సౌరభ్ రాజ్ పూర్తిగా మతం మార్చుకున్నాడు. ఇస్లాం సిద్ధాంతాలకు అనుగుణంగా తన పేరును కూడా మహ్మద్ సలీంగా రిజిస్టర్ చేసుకున్నాడు. ఆ తరువాత మాన్సీ అగర్వాల్‌ను కూడా మతమార్పిడి చేశాడు. ఆమె పేరును రహెలాగా మార్చేశాడు. ఇద్దరూ షరియత్ నిబంధనల ప్రకారం ఖురాన్ సున్నహ్, హదీస్, ఫిఖా, షరియా,కలాం,సూఫీ లాంటి గ్రంథాలను చదివారు. షరియత్ మార్గంలో నడువడం అంటే ఇస్లాం లేదా అల్లాహ్ చూపిన మార్గంలో నడవడమని ప్రచారం చేసేవాడు. కొంతకాలం స్థానిక యువతకు తీమ్రా, రాకెట్ చాట్ యాప్ ల ద్వారా తన ప్రసంగాలను పంపి వినిపించేవాడు. భోపాల్‌లో తన నెట్‌వర్క్‌లో సుమారు 50 మందిని ఏర్పాటు చేసుకున్నాడు.

**సిటీలో మరిన్ని అరెస్టులకు చాన్స్**

పోలీసులు, నిఘా సంస్థలకు చిక్కకుండా మతపరమైన మీటింగ్స్ నిర్వహించేవారు. ఇందులోను మతమార్పిడులపై చర్చించేవారని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ క్రమంలోనే 2018లో సలీం హైదరాబాద్‌కు మకాం మార్చాడు. కొందరి సహకారంతో దక్కన్ కాలేజీలో ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ హెచ్‌వోడీగా జాయిన్ అయ్యాడు. కాలేజీలో ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేవాడు కాదని తెలిసింది. సిటీలో జరిగిన కొన్ని మతపరమైన సమావేశాలకు సలీం హాజరయ్యాడని ఇప్పటికే దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ప్రధానంగా ఇతర మతాలకు చెందిన యువత,ఉద్యోగులను ఇస్లాం వైపు మళ్లించేందుకు సలీం మాస్టర్ మైండ్‌గా పనిచేసిట్లు తెలిసింది. హైదరాబాద్‌లో అరెస్ట్ అయిన ఆరుగురు అనుమానితులను ఏటీఎస్ పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. ఆ తరువాత కూడా సిటీలో మరి కొంత మందిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

## 36 ఏళ్లు లేవు..

(మొదటి పేజీ తరువాయి)

30 వేల రూపాయల జీతంతోనే.. హేమ మీనా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించింది అనేది ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. ఉద్యోగం చేరినప్పటి నుంచి అవినీతికి పాల్పడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పలు కంప్లయింట్స్ కూడా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఆధారాలు కోసం టైం తీసుకున్నామని వెల్లడించారు. ఎంత అవినీతి సొమ్ము ఉంటే మాత్రం.. 100 కుక్కలను ఎలా పెంచుతున్నారనేది సంచలనంగా మారింది. 30 లక్షల రూపాయల టీవీ కొనుగోలు చేశారంటే.. ఏ రేంజ్ లో కాంట్రాక్టర్ల నుంచి దోచుకున్న తిన్నారో అనేది ఆసక్తికరంగా మారింది. చిన్న వయస్సులోనే ఉద్యోగంలో చేరటమే కాదు.. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న సామెత తరహాలో.. ఎడాపెడా సంపాదించేసింది మేడమ్ గారు..

# కీలకం కానున్న సోమేష్...



హైదరాబాద్, మే 12, :మూడు నెలల విరామంతో సీఎస్ సోమేశ్ కుమార్ మళ్లీ ప్రభుత్వంలోకి ఎంట్రీ అయ్యారు. సీఎస్‌గా పని చేస్తున్న సమయంలో జనవరి రెండోవారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఏపీకి వెళ్లారు. అక్కడ పోస్టింగ్ ఇవ్వకపోవడంతో వీఆర్ఎస్ తీసుకున్నారు. కాగా, సోమేశ్ కుమార్ మొదటి నుంచే సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడుగా ముద్రపడ్డారు. దీంతోనే కేడర్ విషయంలో న్యాయస్థానాల్లో కేసులున్నా, వాటన్నింటిని పక్కన పెట్టి సీఎం ఆయనకు సీఎస్ బాధ్యతలు అప్పగించారని చర్చ ఉన్నది. ఇప్పుడు ఏదైనా కీలక పోస్టు ఇస్తారనే హామీతోనే సోమేశ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకున్నారని ప్రచారం జరిగింది. మహారాష్ట్ర బీఆర్ఎస్ పబ్లిక్ మీటింగ్ వేదికపై సోమేశ్ ప్రత్యక్షం కావడంతో త్వరలో ఆయనకు ప్రభుత్వంలో కీలక పదవి ఇస్తారని టాక్ నడిచింది.సీఎం ముఖ్య సలహాదారుడిగా అపాయింట్ కావడంతో సర్కారులో మళ్లీ సోమేశ్ శకం వస్తుందనే ప్రచారం జరుగుతున్నది. ఆయన సీఎస్‌గా పనిచేసినప్పుడు అడ్మినిస్ట్రేషన్ అంతా ఆయన కనుసన్నల్లోనే జరిగేది. ఆయనకు తెలియకుండా ఏ సెక్రటరీ సొంతంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఇప్పుడు సీఎం చీఫ్ అడ్వయిజర్‌గా అపాయింట్ కావడంతో సీఎస్ ఆఫీసు, సీఎంఓ సెక్రటరీల పనితీరుపై ఎఫెక్ట్ పడుతుందేమోనని చర్చ జరుగు తున్నది. అనధికారిక ప్రొటోకాల్ ప్రకారం సీఎస్ శాంతికుమారి, సీఎంఓ సెక్రటరీలు అందరూ ఇప్ప టి నుంచే ఆయన గైడెన్స్ ప్రకారం పనిచేయాల్సి ఉంటుందేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఫైల్‌ను సోమేశ్ కుమార్ పరిశీలించాకే, సీఎం సంతకం కోసం వెళ్లేవిధంగా ఏర్పాట్లు చేస్తారేమోనని టాక్ వినిపిస్తున్నది. సోమేశ్ నియామకంపై అధికారులు, మంత్రుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు తీర్పుతో సోమేశ్ ఏపీకి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్న కొందరు అధికారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. అయితే ఆయన నియామకాన్ని స్వాగతించే ఆఫీసర్లు, మంత్రులు కూడా ఉన్నారు. సోమేశ్ హయాంలో సీఎస్ ఆఫీసుకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ఆయన సీఎస్‌గా ఉండి ఉంటే, సెక్రటేరియట్ ప్రారంభోత్సవంలో ఎంప్లాయిస్‌కు అవమానాలు జరిగేవి కావని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఎంతటి కష్టమైన పనినైనా, ఎంతో దీక్షతో పూర్తి చేసేవారిని మంత్రులు కితాబిస్తున్నారు.

# మహిళపై దాడి చేసిన ఎస్ఐ అనిల్ సస్పెండ్..

హైదరాబాద్ మే 12 :బస్సులో మహిళపై దాడి చేసిన ఆరోపణలపై జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. అనిల్ కుమార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసిన అధికారులు.. గురువారం అనిల్ కుమార్ ను సస్పెండ్ చేశారు. విచారణ నివేదిక ఆధారంగా ఎస్ఐ అనిల్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే అనిల్ పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బుధవారం కరీంనగర్ నుంచి జగిత్యాల వెళ్తుండగా టీఎస్ఆర్‌టీసీ బస్సులో సీటు విషయంలో అనిల్‌కుమార్ భార్య.. షేక్ ఫర్వా అనే మహిళ గొడవపడ్డారు. ఈ సంఘటన గురించి ఎస్ఐ భార్య.. అతనికి ఫోన్ లో చెప్పింది. దీంతో బస్సు జగిత్యాలకు చేరుకోగానే ఎస్ఐ.. బస్సును ఆపారు. అనంతరం ఎక్కి ఫర్వాను ప్రశ్నించారు. ఈ ఘటనను పర్వా తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేస్తుండగా.. పర్వా నుంచి ఫోన్ లాక్కున్న ఎస్ఐ ఆమెపై దాడి చేశారు. అనంతరం ఫర్వాతోపాటు ఆమె తల్లిపై పోలీసులు దాడి చేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితులు జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఎస్సై అనిల్ ఓవరాక్షన్‌పై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సైతం సీరియస్ అయి.. చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. బాధితులు ఎస్పీ ఎ భాస్కర్‌ను కలవడంతో విచారణకు ఆదేశించారు. ఎస్ఐ, అతని భార్య, మరో కానిస్టేబుల్‌పై ఐపీసీ సెక్షన్ 290, 323, 341 కింద కేసు నమోదు చేసిన అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. విచారణ నివేదిక ఆధారంగా గురువారం ఐజీ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉత్తమ సర్వీస్ సేవ పురస్కారం అందుకున్న ఎస్సై ఎన్.బుగ్గయ్య




ఇబ్రహీంపట్నం మే తేది 12 ప్రజా పాలన ప్రతినిధి: హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్. బుగ్గయ్య లకు ఉత్తమ సర్వీస్ సేవా పురస్కారం బుధవారం రవీంద్రభారతిలో హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను గతంలో కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉత్తమ పురస్కారాలు అందుకున్నానని బుగ్గయ్య తెలిపారు. ఉత్తమ సర్వీస్ సేవా పురస్కారం అందుకున్న నాకు మరింత బాధ్యత పెరిగిందని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట ప్రజలకు సేవలను అందిస్తారని పత్రిక విలేకరులతో తెలిపారు, ఈ కార్యక్రమంలో డి జి అంజన్ కుమార్ యాదవ్. ప్రిన్సిపల్ సెక్రెటరీ. హైదరాబాద్ సిపీ సివి ఆనంద్. స్వాతి లక్రా. వివిధ పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు. పోలీస్ శాఖకు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ బుగ్గయ్య సబ్ ఇన్స్పెక్టర్.

## గ్రూప్-1 పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మే 11, ప్రజాపాలన :జూన్ 11వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉషోదయ ఉన్నత పాఠశాల, కార్మెల్ ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టి.ఎస్. డబ్ల్యు. ఆర్. ఎస్.జె.సి.జి., ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల-రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఉషోదయ ఉన్నత పాఠశాల, ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, మిమ్స్ డిగ్రీ కళాశాల, సెయింట్ మేరీస్, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలు, మిమ్స్ జూనియర్ కళాశాల, వాగ్దేవి డిగ్రీ కళాశాల, ఆక్స్ఫర్డ్ క్రియేటివిటీ, ట్రినిటీ, కార్మెల్ ఉన్నత పాఠశాలలు, శ్రీహర్ష, సింగరేణి మహిళ, భవిత, సి.వి. రామన్ డిగ్రీ కళాశాలలు, ఆర్.బి. హెచ్.వి. ఉన్నత పాఠశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల, కృష్ణవేణి టాలెంట్, సెవెన్ హిల్స్, మిమ్స్ ప్లే ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, వేసవి దృష్ట్యా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో ప్రత్యేక పూజలు చేసిన కవ్వంపల్లి



శంకరపట్నం మే 12 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామ శివారులోని శ్రీ వాలి సుగ్రీవ సీతా లక్ష్మణ హనుమత్ సమేత రామచంద్ర స్వామి వార్షికోత్సవం రెండు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకి స్వామివారి ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచ్ తాటికొండ సదానంద చారి గురుస్వామి, హనుమాన్ మాల ధారణ దీక్షాపరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళతో ప్రయాణ ముచ్చట్లు

**గోవిందపురం నర్సమ్మతో ఎమ్మెల్యే ఆనంద్ సరదా ప్రశ్నావళి**
**కారు ప్రయాణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పనితీరుపై ఆరా**



వికారాబాద్ బ్యూరో 12 మే ప్రజా పాలన : మోమిన్ పెట్ మండల పరిధిలోని గురువారం పలు శుభకార్యాలను ముగించుకొని వికారాబాదుకు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తిరుగు ప్రయాణమయ్యారు. వికారాబాద్ కు వస్తున్న క్రమంలో మల్ రెడ్డి గూడ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలవడంతో దాటడానికి ఇబ్బంది పడుతున్న గోవిందపురం నర్సమ్మను చూసి ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. పెద్దమ్మా నువ్వు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ఎర్రవల్లి గేటుకు వెళ్లాలని గోవిందపురం నర్సమ్మ బదులిచ్చింది. పెద్దమ్మను కార్లో కూర్చోబెట్టుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం పనితీరుపై ప్రశ్నావళిని ఒక్కొక్కటిగా సంధించారు. ఊళ్ళో ఏం పని చేస్తారు పెద్దమ్మా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. స్పందించిన పెద్దమ్మ ఏంపని జేస్తమంటని, వొట్టిగనే తిరుగుతం. ఆడిడ కూసుంటమని, నాలుగు గొర్లు మేపితే మన కూలి మనకు మిగులతదని గొర్లు మేపుతున్నాం. మీ ఆయన అంజయ్య (70) నా...! మీ ఆయనకు పించన్ వస్తుందా ? ఎంతొస్తుంది ? ముందు దోసా వస్తుండే...ఇప్పుడేమో రెండువేలు రెండు వేలొస్తుందని చెప్పింది. ఇప్పుడు 2016 రూపాయలు పెన్షన్ వస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ పెన్షన్ ఎ వరిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా దొర ఇస్తున్నాడేమోనని పెద్దమ్మ చెప్పింది. మీకు భూమి ఉన్నదా ? రైతుబంధు వస్తుందా అని ఆరా తీశారు. మాకు 2 ఎకరాల భూమి ఉందని పెద్దమ్మ తెలిపారు. రైతుబంధు ( లాగోడి పెట్టుబడి) ఎకరానికి 10 వేల చొప్పున 2 ఎకరాలకు 20 వేలు కేసీఆర్ ఇస్తున్నడని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దమ్మకు ముగ్గురు బిడ్డలు ఒక్క కొడుకు అని చెప్పింది. బిడ్డ పెళ్ళయ్యిందా ? కళ్యాణలక్ష్మి వచ్చిందా అని ప్రశ్నించారు. లక్ష రూపాయలు వొచ్చునవని పెద్దమ్మ చెప్పింది. బిడ్డ కాన్పయ్యిందా ? ఎక్కడయ్యిందని ఎమ్మెల్యే అడిగారు. ప్యాట్ల ( సదాశివపేట) సర్కార్ దవాఖాన్లో అయ్యిందని బదులిచ్చింది. కెసిఆర్ కిట్ ఇచ్చిండ్రా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రెండు శీరలు మిగతా అన్ని ఇచ్చిండ్రని పెద్దమ్మ చెప్పింది. ఏడ పుట్టిండో సారు సల్లగుండాలి. పెద్దకొడుకులా వచ్చి నెలనెలా పైసలిస్తుండు. ఆ సార్ ను యాదిబెట్టుకుంటాం.

## మధిర టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్




మధిర మే 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఈ సందర్భంగా టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న జరిగే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోండి.ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ కోరారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో.మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో మెగా జాబ్ మేళా వాల్పోస్టర్ విడుదలఈనెల 21న ఖమ్మంలో పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ పేర్కొన్నారు. శుక్రవారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన కమిషనర్ విష్ణు వారియర్ 21న జరిగే జాబ్ మేళా వాల్పోస్టర్ను విడుదల చేశారు. వారి వెంట వైరా ఏసిపి రెహమాన్ మధిర సిఐ మురళి టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా 4వారాల ఉపాధికూలీల పెండింగ్ బిల్లులు విడుదల



ఇబ్రహీంపట్నం తేదీ మే 12 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలా 6వారాల పెండింగ్ బిల్లులు ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 8న ఎంపీ డిఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా జరిగిన పోరాట ఫలితంగా ఈరోజు 4 వారాల బిల్లులు విడుదల చేయడం జరిగింది ఉపాధి హామీ చట్ట ప్రకారంగా ప్రతి వార వారం ఇబిల్లులు ఈయ్యాలని రులు ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నెలలు గడచినా బిల్లులు రాక పోవడం వలన కూలీలకు రోజువారీ అవసరాలు తిరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి వుంది ఫలితంగా కూలీలు వలసలు పోతున్నారు ఇంక రాని పెండింగ్ లో బిల్లులు వెంటనే విడుదల చేయాలి పేస్లిప్పులు క్రమం తప్పకుండ ప్రతి వారం ఇవ్వాలి. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలు వడ దెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు కాబట్టి వడ దెబ్బకు గురికాకుండా పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం. ఉపాధిలో తెచ్చిన కొత్త మార్పులు రద్దు చేయాలనీ. కూలీలా అన్ని సమస్యలు పరిస్కారం కోసం భవిషత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్బంగా కూలీలకు పిలుపు ఇవ్వడం జరిగింది

# అనంతగిరి అడవుల్లో ఉగ్రవాదులకు శిక్షణ నిజం కాదు: జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 12 మే ప్రజా పాలన : కొన్ని దృశ్య ప్రచార సాధనాలలో, సామజిక మధ్యమాలలో అనంతగిరి అడువులలో ఉగ్రవాదులకు శిక్షణ అని వచ్చిన కథనాలలో ఎలాంటి నిజం లేదని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణం హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నందున చాలా మంది పర్యాటకులు అనంతగిరి కి వస్తూపోతూ ఉంటారని పేర్కొన్నారు. పర్యాటకుల సంరక్షణ నిమిత్తం అనంతగిరిలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. చెక్ పోస్ట్ లు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ %డ% డ్రైవ్ లు ఏర్పాటు చేసి వచ్చి పోయే వాహనాలపైనా పత్యేక నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనంతగిరి గుట్ట పరిసర ప్రాంతాలలోని కాలనీలలో తరుచుగా కార్డన్ %డ% సర్చ్ లు, నాకాబందీ లు ఏర్పాటు చేసి కొత్త వ్యక్తుల రాకపోకల పైన ప్రత్యేక నిఘా పెట్టామని వివరించారు. జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా అవాస్తవ విషయాలను నమ్మి భయాందోళనలకు గురికావద్దని భరోసా కల్పించారు. జిల్లా ప్రజల శాంతిభద్రతల సంరక్షణలో భాగంగా జిల్లా పోలీస్ ఎల్లపుడూ ముందు వరసలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతగిరి గుట్ట అడవులలో ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చినట్లు ఏమైనా ఆధారాలు ఉంటే వెంటనే పోలీసు అధికారులకు అందజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో,( నిర్మల్ ),మే12, ప్రజాపాలన: నిర్మల్ జిల్లాలోని మున్సిపాలిటీ ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి సమావేశం మందిరంలో నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంని ర్వహించినారు . ఈ సమావేశంలో రెవిన్యూ, పారిశుధ్య, పట్టణ ప్రణాళిక విభాగ అధిపతులతో సమావేశమునిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ విభాగమునకు సంబంధించిన రెవెన్యూ పెంపొందించు కునేందుకు దానితో పాటు ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అదేవిధంగా పురపాలక శాఖ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల లో వేగం పెంచాలని ఆదేశించారు. శానిటేషన్ విభాగమునకు సంభందించి రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో లోని నీటి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలుగా శానిటేషన్ పరంగా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముంపునకు గురయ్యే కాలనీలకు ముందస్తు చర్యగా నీళ్లు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్ కమిషనర్ సివిఎన్ రాజు,భైంసా కమిషనర్ వెంకటేష్, ఖానాపూర్ కమిషనర్ రత్నాకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేపట్టకపోవడం అప్రజాస్వామికమే



జన్నారం, మే 12, ప్రజాపాలన: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టకపోవడం అప్రాయజాస్వామికమేని, శుక్రవారం బీసీ కులాల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉద్యమ పోరాట సమితి కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ కులగనున చేపట్టడం ప్రజాస్వామిక మౌలికత శాస్త్రీయంగా తీసిన లెక్కలలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవడం కేంద్ర ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. బీసీ కులగణన నిర్వహించి, బీసీల జీవన ప్రమాణాల్లో పెరుగుదలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల గణన చేసే ఉద్దేశం తమకు లేదని కేంద్రం ప్రభుత్వమే ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కర్తవ్యాన్ని విస్మరించడం అప్రాజాస్వామికమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. బీసీ కులగనున చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ శ్రీరాముల గంగాధర్, మూల భాస్కర్ గౌడ్ మామిడి విజయ్, ఆడేపు లక్ష్మీనారాయణ, కాదర్ల నరసయ్య, కోడి జుట్టు రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## సొంత వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ విద్య బోధనలో లేదు



వికారాబాద్ బ్యూరో 12 మే ప్రజా పాలన : లీకు వీరులతో ప్రశ్నపత్రాలను జిరాక్స్ సెంటర్లకు రప్పించి ప్రతి ప్రశ్నకు సరైన సమాధానాన్ని రాసి చిట్టీల రూపంలో విద్యార్థులకు అందజేసి ఫలితాలలో మేమే మొనగాల్లమని కొలరెగలేసుకునే ఉపాధ్యాయులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ టిపి సిపిఐ ఎంఎల్ నాయకులు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా విద్యావ్యవస్థలో ఎంత డొల్లతనం ఉన్నదో నిరూపించారని ధ్వజమెత్తారు. నాలుగు పాఠశాలల్లో 0 (సున్నా) ఫలితాలు రావడం విద్యా బోధకుల పనితీరుకు నిదర్శనం అని జెప్పి పొడిచారు. నేటి ఉపాధ్యాయులు తమ స్వంత వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు విద్యను అందించాలనే ధ్యాస లేకుండా పోయిందని ఘాటుగా విమర్శించారు. పదికి పది జీపీఏ సాధించే విద్యార్థుల సంఖ్య ముని వేళ్ళ పై లెక్క పెట్టాల్సిన ఆవశ్యకత వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకులతో మా పాఠశాల విద్యార్థులు గొప్పగా చదివారని ఏతులు చెప్పుకుంటూ డాంబిక ప్రచారాలకు దిగే ప్రైవేటు యాజమాన్యాలు నేడు దిగాలు పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. నిఖార్సైన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పర్యవేక్షణతో జిల్లా విద్యా వ్యవస్థ డొల్లతనాన్ని వెలికి తీశారని పలువురు విద్వాంసులు కొనియాడుతున్నారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో వైఎస్ఆర్ టిపి జిల్లా అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్ వైయస్సార్ టిడిపి పరిగి ఇంచార్జ్ కోళ్ల యాదయ్య పరిగి మండల అధ్యక్షుడు జాకబ్ పూడూరు మండల అధ్యక్షుడు యాదగిరి పరిగి విభజన విభాగం అధ్యక్షుడు బాల్రెడ్డి సిపిఐ ఎంఎల్ పరిగి డివిజన్ సెక్రెటరీ మల్లేష్ బసిరెడ్డి యాదయ్యలు ఉన్నారు.

# హానికర కంటి వ్యాధుల నివారణే లక్ష్యం

## కోటమర్పల్లిలో కంటి వెలుగు ప్రారంభం

## శుక్రవారం నుండి 10 రోజుల పాటు కంటివెలుగు

## కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య





వికారాబాద్ బ్యూరో 12 మే ప్రజాపాలన : కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించనున్నామని కోటమర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య రిబ్బన్ కట్ చేసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ హానికర కంటి వ్యాధుల నివారణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజలందరికీ కంటి స్క్రీనింగ్, విజన్ పరీక్షను నిర్వహిస్తారని వెల్లడించారు. కంటి అద్దాలను ఉచితంగా సమకూర్చడం, సర్జరీలు, ఇతర చికిత్సలను ఉచితంగా పొందే అవకాశం ఉందన్నారు. సాధారణ కంటి వ్యాధులకు మందులను సమకూర్చనున్నారని వివరించారు. ఆర్థిక స్తోమతలేని గ్రామీణ ప్రజలు హైదరాబాదు కు వెళ్ళి కంటి పరీక్షలు చేయించుకోవడం ఖర్చుతో కూడుకున్నదన్నారు. కంటి వైద్యులే కోటమర్పల్లి గ్రామానికి వచ్చి కంటిపరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమం కోటమర్పల్లిలో శుక్రవారం నుండి 10 రోజుల పాటు కొనసాగనున్నదని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. గ్రామ సర్పంచ్ ముందుగా తన కళ్ళను పరీక్షించుకొని మిగతా వారికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు అధికారి డాక్టర్ వెంకట్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సిరిపురం రఘుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు మెంబర్లు చామల జహింద్ రెడ్డి, రాహుల్, తుడుం పూలమ్మ, వేణుగోపాల్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సిములు, కారోబార్ సురేందర్ రెడ్డి, కంటి వెలుగు సిబ్బంది గణేష్, అస్మా, దీప, ఏఎన్ఎం బి.రాజమ్మ, ఆశ వర్కర్లు కిష్టమ్మ, లావణ్య, లక్ష్మీ, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## ఈ మూలమలుపులతో ఎన్నో ప్రమాదాలు




మధిర, మే 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్ లో ఎన్నో ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. ఈ మలుపుల వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్ అండ్ బి రోడ్డుకి ఆనుకొని డ్రైనేజీ ఉండడం వల్ల మూలమలుపు ప్రాంతంలో ఎదురెదురుగా వచ్చిన వాహనాలు తప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్ అండ్ బి కి సంబంధించిన అధికారులు ఎటువంటి హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయలేదని, దీనివల్ల కొత్తగా వచ్చే వాహనదారులు ప్రమాద మలుపును గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. అదేవిధంగా మధిర- రాయపట్నం ఆర్ అండ్ బి రోడ్ బ్రిడ్జి తర్వాత వై జంక్షన్ లో ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎటువంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం వల్ల వాహనదారులు అయోమయంలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు , సంబంధిత ఉన్నత అధికారులు ,ఆర్ అండ్ బి అధికారులు మరిన్ని ప్రమాదాలు జరగకముందే సమస్యను గుర్తించి పరిష్కరించవలసిందిగా మీడియా ద్వారా తెలియజేస్తున్నారు.

## మండలంలో పర్యటించిన ఎంపీ నామ,జడ్పీ చైర్మన్ లింగాల





బోనకల్, మే 12 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని శుక్రవారం నాడు బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, జిల్లా రైతు బందు కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, బొమ్మెర రామ్మూర్తి పర్యటించారు. అందులో భాగంగా ముందుగా బోనకల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావు సిఫార్సు మేరకు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో నియోజకవర్గంలో ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు రూ. 26,47,500/- లక్షల రూపాయల సీఎం సహాయ నిది నుండి చెక్కులు మంజూరు కాగా వాటిని బోనకల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసి బానోతు కొండ, బీఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ కార్యదర్శి తేళ్లూరి రమేష్, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, రావినూతల గ్రామ రైతు కన్వీనర్ షేక్ జానీ, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సైదా, ఎస్ టి సెల్ మండల కన్వీనర్ మూడవత్ సైదా, మండల బీఆర్ఎస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, భూక్యా లాక్యా, తమ్మారపు బ్రహ్మయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మైక్రో ఏటీఎం ద్వారా పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు

### అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్





బోనకల్, మే 12 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో దేశం లోనే మొదటిసారిగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ లలో ఇదివరకు ఎన్నడూలేని విధంగా మైక్రో ఎటిఎం ద్వారా ఖమ్మం రీజియన్ ప్రొద్దుటూరు బ్రాంచ్ తూటికుంట్ల గ్రామంలో బ్యాంక్ మిత్ర పాలకేటి మాధవి వద్ద పాస్ బుక్ ప్రింటింగ్ ను శుక్రవారం ఖమ్మం రీజినల్ మేనేజర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం ద్వారా పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు వచ్చే విధంగా ఐఆర్ఐఎక్స్ టెక్నాలజీ అభివృద్ధి చేసిన సంస్థ ను ప్రత్యేకంగా అభినదించారు. అదేవిధంగా గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ యొక్క ప్రతీ ఖాతా దారుడు ఉచితంగా పాస్ బుక్ సేవలు పొందవచ్చు అన్నారు. ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం కూడ ఉండదని, గ్రామ ప్రజలకు పాస్ బుక్ ముద్రణ యొక్క ప్రాముఖ్యత ను గురించి వివరించారు. అదేవిధంగా అన్నీ బ్యాంక్ మిత్రపాయింట్లలో కూడ ప్రింటర్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో అడ్వాన్స్ మేనేజర్ దేవేందర్, నోడల్ అధికారి రమేష్, పొద్దుటూరు శాఖ అధికారి అన్వర్లాల్, ఐఆర్ఐఎక్స్ సంస్థ నుండి రీజినల్ ఇంచార్జ్ శోభన్, రీజనల్ హెడ్ ప్రసాద్, ఛానల్ మేనేజర్ లు దాసు, మధు, నాగరాజు, తూటికుంట్ల గ్రామ సర్పంచ్, బ్యాంక్ మిత్రులు,డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధిర టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్



మధిర మే 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఈ సందర్భంగా టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న జరిగే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోండి.ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ కోరారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో.మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో మెగా జాబ్ మేళా వాల్పోస్టర్ విడుదలఈనెల 21న ఖమ్మంలో పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ పేర్కొన్నారు. శుక్రవారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన కమిషనర్ విష్ణు వారియర్ 21న జరిగే జాబ్ మేళా వాల్పోస్టర్ను విడుదల చేశారు. వారి వెంట వైరా ఏసిపి రెహమాన్ మధిర సిఐ మురళి టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఖబర్దార్ రేవంత్ రెడ్డి



ఇబ్రహింపట్నం మే 12 ప్రజా పాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం యాదవ సంఘం నాయకులు ఆవుల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ. ఖబర్దార్ రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు.బడుగు బలహీన వర్గాల మంత్రి అయితే నీకు అంతంలకన అహంకారమా ధోరణి నోరు అదుపులో పెట్టుకో లేకపోతే తెలంగాణలో తిరగలేవు వెంటనే గౌరవ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ కి గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పకపోతే తగిన బుద్ధి చెబుతాము తెలంగాణలో నిన్ను ఎక్కడ తిరగనివ్వకుండా చేస్తాం మా గొల్ల కురుమలతో పెట్టుకున్న ఏ నాయకుడు ముందు పడలేదు తస్మా జాగ్రత్త రేవంత్ రెడ్డి

## గుడ్ మార్నింగ్ మధిర పేరుతో యాత్రలు చేస్తున్న నాయకులారా..

## మధిర అభివృద్ధి ఎక్కడ అంటూ బిజెపి పట్టణ కమిటీ ప్రశ్నిస్తుంది



మధిర మే 12 ప్రజా పాలన ప్రతినిధి: గుడ్ మార్నింగ్ మధిర పేరుతో యాత్రలు చేస్తున్న నాయకులారా,మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి ఎక్కడ,?మధిర లో ఎక్కడ చుసిన చెత్తతో స్వాగతం పలికే రోడ్లు,పరిశుద్ధ నిర్వహణ లోపంతో మసకబారుతున్న మధిర ప్రతిష్ట,ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న, బీజేపీ మధిర పట్టణ కమిటీ ప్రశ్నిస్తుంది.నిత్యం వేలాదిమంది ప్రయాణించే ప్రధాన రహదారి ప్రక్కన డంపింగ్ యార్డ్,ప్రార్థన స్థలం (మసీద్ )ప్రక్కన,షాదీఖానా వద్ద, మినీ డంపింగ్ యార్డ్,గా మారుస్తూ,పరిశుద్ధవ్యర్థలను అక్కడే పరపోయటం వల్ల మినీ డంపింగ్ యార్డ్ గా తయారు అయినా పరిస్థితి,ప్రక్కనే కరెంట్ ట్రాన్సఫర్మర్,నిత్యం మసీద్ లో ప్రార్థనలకు వెళ్లి వొచ్చేవాళ్ళు జన సంచారం ఉన్న ప్రాంతంలో,పారిశుధ్య వ్యర్థలను వేయటం, అక్కడి నివసించే ప్రజలు ఇబ్బందులు పట్టని, ప్రజాప్రతినిధులు,రాయపట్నం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడినుండి తరలించాలని ఎప్పటినుండో ప్రజల కోరుకుంటున్నరు,ఇప్పటికి పటించుకొని మున్సిపల్ పాలకవర్గం ,ప్రజాప్రతినిధులు,చర్యలు తీసుకోని, అధికారులు,కోట్లాది రూపాయలు తో అభివృద్ధి చేస్తున్నాం అని డబ్బా కొట్టుకుంటున్న మధిర అభివృద్ధి ప్రదాతలు ,ఎక్కడ మీరు చేసిన అభివృద్ధి అని ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు,తక్షణమే, రాయపట్నం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ ను మార్చాలి అని బీజేపీ పట్టణ కమిటీ నుండి డిమేండ్ చేస్తున్నాం,లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలసి, మున్సిపల్ ఆఫిసు ముట్టడికి సైతం వెనుకడం అని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, లిఏలూరి నాగేశ్వరరావులి, బీజేపీ జిల్లా కార్యదర్శి, లిచిలువేరు సాంబశివరావులి, జిల్లా అధికారప్రతినిధి, లిరామిశెట్టి నాగేశ్వరరావులి, పట్టణ అధ్యక్షులు, లిపాపట్ల రమేష్లి, యువమోర్చ జిల్లా కార్యదర్శి, లికాసినా నాగభూషణంలి, సీనియర్ నాయకులు, లికొప్పురావూరి రామయోగేశ్వరావులి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు, లిగరిడేపల్లి వేణులి, యువమోర్చ అధ్యక్షులు, లికుక్కల రాము, శివలి, తదితరులు పాల్గున్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) : పది ఫలితాల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు (జోయ తరుణ్ 9.3,అంజలి 9.3,వనజ 9.3,పూజ9.2,బి.శిరీష9.2, ఎన్ శిరీష 9.2) మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆదేశానుసారం 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విద్యార్థులను శాలువాలతో సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అలాగే విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, అధ్యాపకులను కార్పొరేటర్ సన్మానించారు.అనంతరం కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి పాఠశాల92%మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ కు ధీటుగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ,మంచి విద్య బోధన కల్పించడం ద్వారానే ఇలాంటి మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు,అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు అశోక్ రెడ్డి,రవిందర్ చారి,రాజు కుమార్ నాయక్,శివరాజు,తిరుమలేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ను పరామర్శించిన విజయశాంతి



మేడిపల్లి, మే12 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తండ్రి మురళీధర్ రావు వైకుంఠ సమారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ ఎంపీ విజయశాంతి రామంతపూర్లో మురళీధర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ ను ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావుగారు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గొరిగే కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు గారితో పాటు ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లాస్థాయి నాయకులు డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియాకు గాడి



మధిర మే 12 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రాయపట్నం గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలుమధిర మండలం రాయపట్నం గ్రామంలో చెలరేగుతున్న ఇసుక మాఫియాకు రాయపట్నం ప్రజలు. సర్పంచ్ ఆధ్వర్యంలో, ఇసుకను తోలకొండ ఏరుకు జెసిపితో గాడి పెట్టడం జరిగింది. గ్రామ ప్రజలు అధికారులకు పలుసార్లు తెలియపరిచిన, ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టలేదు. దీనితో గ్రామ ప్రజలు రెచ్చిపోయి . ట్రాక్టర్లు వెళ్లకుండా జెసిపితో తో ఏరుకు గాడి పెట్టడం జరిగింది, ఇకనైనా అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవలసినదిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



మధిర మే 12 ప్రజాపాలన ప్రతినిధి:మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని మధిర సంతోష్ మోటార్స్ టీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి నర్స్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో అంకితభావంతో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి వందనాలని,కరోనా టైంలో ప్రాణాల సేతం లెక్కచేయకుండా తమ వృత్తిని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎండి అనిల్ కుమార్ , డాక్టర్ శ్రీనివాస్, హెడ్ నర్స్ మనోహర్, శైలజ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## “ఉస్తాద్ భగత్ సింగ్” పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!




ఇపుడు సోషల్ మీడియా సహా సినీ వర్గాల్లో కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లేటెస్ట్ సినిమా “ఉస్తాద్ భగత్ సింగ్” హవా అయితే నడుస్తుంది. దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి పవన్ ని నెక్స్ట్ లెవెల్లో ప్రెజెంట్ చేయడంతో ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ అయితే దక్కింది. అయితే ఈ గ్లింప్స్ రిలీజ్ చేయక ముందు వరకు కూడా ఈ సినిమా విషయంలో గాని దర్శకుడు హరీష్ శంకర్ విషయంలో గాని ఇదొక రీమేక్ అని ఫ్యాన్స్ చాలా అసంతృప్తి వ్యక్తం చేశారు.కానీ ఈ గ్లింప్స్ చూసాక అసలు ఒరిజినల్ కి రీమేక్ సినిమానేనా అనేలా చేసాడు హరీష్. అయితే ఈ చిత్రం తేరి కి రీమేక్ అయినప్పటికీ కేవలం ఆ చిత్రంలో కొద్ది పాటి లైన్ గాని సీన్స్ గాని ఉస్తాద్ లో కలుస్తాయట. దీనితో దాదాపు 90 శాతం సినిమా అంతా కూడా కొత్త గానే ఉంటుంది అని హరీష్ ఆ రేంజ్ మార్పులు చేర్పులు ఈ సినిమాకి చేసారని మొత్తం మార్చేసి ఫ్యాన్స్ కి కావాల్సిన మాస్ స్టఫ్ తో అయితే సినిమాని రెడీ చేస్తున్నారని ఇపుడు తెలుస్తుంది.

## అభిరామ్ టార్గెట్ టాలీవుడ్ ఆడియన్సే!



విక్టరీ వెంకటేష్ తర్వాత దగ్గుబాటి కుటుంబం నుంచి సురేష్ బాబు పెద్ద కుమారుడు రానా తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. వెంకటేష్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని రానా ఎంట్రీ ఇచ్చాడు. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. అయితే బాబాయ్ లా అబ్బాయ్ కి తెలుగులో అంత మాస్ ఫాలోయింగ్ లేదు. అందుకు కారణం రానా డిఫరెంట్ వేలో సినిమాలు చేయడమే. పాన్ ఇండియాలో ఫాలోయింగ్ కోసం రానా వివిధ భాషల్లో సినిమాలు చేసాడు.తెలుగులో చేసిన సినిమాలు కూడా కమర్షియల్ గా పెద్ద సక్సెస్ సాధించినవి కావు. ఆ రకంగా బాబాయ్ అంత మాస్ ఫాలోయింగ్ రానాకి లేదు. ‘బాహుబలి’ సినిమాలో భల్లాల దేవ్ లో కనిపించినా అది సక్సెస్ వరకే పరిమితమైంది.తెలుగు నాట అతని ఇమేజ్ ని రెట్టింపు చేయడంలో వర్కౌట్ అవ్వలేదు. అందుకే రానా సైతం ‘విరాట పర్వం’ టైమ్ లోనే ఇక వైవిధ్యమైన సినిమాలు చేయనని...అన్ని వర్గాలకు కనెక్ట్ అయ్యే చిత్రాలే చేస్తానని ఓ నిర్ణయానికి వచ్చారు.అయితే అభిరామ్ విషయంలో రానా...తండ్రి సురేష్ బాబు మాత్రం ఆ రకమైన తప్పు జరగకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. తేజ దర్శకత్వం వహిస్తోన్న ‘అహింస’ సినిమాతో అభిరామ్ హీరోగా పరిచయం అవుతోన్న సంగతి తెలిసిందే. రామానాయుడు ముద్దుల మనవడిగా...సురేష్ బాబు చిన్న కుమారిడిగా అభిరాం పరిశ్రమలో ముందే ఫేమస్. నటుడు కాకముందే కొన్ని రకాల సంచలన విషయాల్లో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే.తేజ చేతుల్లో పెడితే ఉదయ్ కిరణ్ లో యువతకి రీచ్ అవుతాడు! అన్న ఆలోచనతో అభిరామ్ బాధ్యతలు తేజకి అప్పగించారు. ఏ నటుడికైనా మాస్ ఫాలోయింగ్ కీలకం. ఎలాంటి సినిమాకైనా తొలి రెండు రోజులు వాళ్లే కీలకం కాబట్టి ముందుగా ఆ రీచ్ ని సంపాదించాలి. అభిరామ్ కొన్నాళ్ల పాటు తెలుగు ఆడియన్స్ టార్గెట్ గా సినిమాలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది. ఎలాంటి సినిమాతో అయితే మాస్ లోకి వెళ్తే బాగుంటుంది! అన్న దానిపై పక్కా ప్రణాళికని తండ్రి సురేష్ బాబు సిద్దం చేసి పెట్టుకున్నట్లు సమాచారం. అభిరామ్ ఎనర్జీకి తగ్గ స్టోరీల్ని ఆయన సెలక్ట్ చేసి పెడుతున్నారుట. ‘అహింస’ రిలీజ్ తర్వాత వెంటనే మరో ప్రాజెక్ట్ పట్టాలెక్కించే ప్లాన్ లో ఉన్నట్లు తెలిసింది.

## హను మాన్” పాన్ వరల్డ్ రిలీజ్ పై డైరెక్టర్ క్లారిటీ.!




ప్రస్తుతం మన టాలీవుడ్ సినిమా నుంచి ఎలాంటి ప్రోడక్ట్ లు ఇండియన్ సినిమా దగ్గర వస్తున్నాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ముఖ్యంగా యంగ్ దర్శకులు కూడా తమ సత్తా చాటుతు పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ లెవెల్ సినిమాలు కూడా చేస్తున్నారు. అలాంటి దర్శకుల్లో అవార్డ్ విన్నింగ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ కూడా ఒకరు. మరి ఈ దర్శకుడు ఇప్పుడు చేస్తున్న భారీ చిత్రమే “హను మాన్”.యంగ్ హీరో తేజ సజ్జ తో అనౌన్స్ చేసిన ఈ సినిమా టీజర్ తో యూనానిమస్ టాక్ తెచ్చుకుంది. దీనితో ఈ సినిమాపై హైప్ వేరే లెవెల్ కి వెళ్లగా మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ లెవెల్ రిలీజ్ అంటూ బిగ్గెస్ట్ అనౌన్సమెంట్ చేసారు. అయితే ఈ టాలెంటెడ్ దర్శకుడు లేటెస్ట్ గా ఈ సినిమా పాన్ వరల్డ్ రిలీజ్ ఎందుకు చేస్తున్నామో తెలిపాడు.మొదటగా సినిమాని అనౌన్స్ చేసినప్పుడు నిర్మాత నిరంజన్ రెడ్డి గారికి ఇండియా లో ఇతర భాషల నుంచి సినిమా పాన్ ఇండియా రిలీజ్ కావాలని కోరుకున్నారని దీనితో హిందీ సహా ఇతర భాషల్లో ముందు ప్లాన్ చేయగా తర్వాత చైనా, జపాన్, కొరియా లాంటి దేశాల నుంచి కూడా నిర్మాతకి కాల్స్ వచ్చాయని దీనితో హను మాన్ లాంటి యూనివర్సల్ సబ్జెక్ట్ ని తాము పాన్ వరల్డ్ లెవెల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేశామని తెలిపాడు. మరి ఈ అవైటెడ్ సినిమా అయితే ఎప్పుడు వస్తుందో చూడాలి.

## సినిమాలపై పవన్ ఫైనల్ డెసీషన్ ఇదే




సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఏకధాటిగా ప్రాజెక్టులను పట్టాలెక్కిస్తూ జెట్ స్పీడుతో దూసుకుపోతోన్నాడు టాలీవుడ్ టాప్ హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్. ‘వకీల్ సాబ్’తో వచ్చిన అతడు.. ఆ తర్వాత ‘భీమ్లా నాయక్’లో నటించాడు. ఈ చిత్రాలకు భారీ రెస్పాన్స్ దక్కడంతో ఈ మెగా హీరో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని సినిమాలను లైన్లో పెట్టుకుంటూ వెళ్తోన్నాడు.ప్రస్తుతం పవన్ కల్యాణ్.. క్రిష్ జాగర్లమూడితో కలిసి ‘హరిహర వీరమల్లు’ సినిమా చేస్తోన్నాడు. ఇది దాదాపు 70 శాతానికి పైగానే షూటింగ్ను జరుపుకుంది. త్వరలోనే మిగిలిన భాగాన్ని కూడా పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసుకుంటోంది. దీనితో పాటు ‘వినోదయ సీతమ్’ రీమేక్లోనూ నటిస్తోన్నాడు. ఈ మూవీలో తన పార్టును పవన్ కల్యాణ్ పూర్తి చేసుకున్నాడు. పవన్ కల్యాణ్ ఇప్పుడు సుజిత్ దర్శకత్వంలో OG’ హరీష్ శంకర్తో ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రాలను కూడా చేస్తోన్నాడు. వీటికి సంబంధించిన రెగ్యూలర్ షూటింగ్ కూడా ఇప్పటికే మొదలైంది. అంతేకాదు ఈ రెండు సినిమాల ఫస్ట్ షెడ్యూళ్లు విజయవంతంగా కంప్లీట్ అయ్యాడు. ఈ సినిమాలను కూడా పవన్ డేట్స్ను బట్టి షూటింగ్ జరుపుకుంటూ వస్తున్నారు.ఒకవైపు సినిమాల్లో బిజీగా గడుపుతూనే పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ అధ్యక్షుడిగా ప్రజల పక్షాన పోరాటాలు చేస్తోన్నాడు. ఈ పరిస్థితుల్లో ఈ స్టార్ హీరో ప్రస్తుతం కమిట్ అయిన చిత్రాలను కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేయాలని డిసైడ్ అయ్యాడట. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలపైనే దృష్టి సారించాలని అనుకుంటున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని సదరు డైరెక్టర్లకు కూడా చెప్పాడట. పవన్ కల్యాణ్ గతంలో కంటే ఇప్పుడు ఎంతో వేగంగా సినిమాలను పూర్తి చేసుకుంటూ వస్తున్నాడు. ఆ నమ్మకంతోనే దర్శకులందరికీ ఆరు నెలల గడువు ఇచ్చినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఆయన సూచన ప్రకారం క్రిష్ సుజిత్ హరీష్లు నడుచుకుంటే.. ఈ చిత్రాలన్నీ పూర్తి చేసుకోవచ్చని టాలీవుడ్కు చెందిన కొందరు సినీ విశ్లేషకులు అంచనాలు వేస్తోన్నారు. మరి పవన్ టార్గెట్ను ఆ దర్శకులు చేరుతారో లేదో చూడాలి మరి!

## నిఖిల్ కి పోటీగా సాయితేజ్ తయారైనట్లే!



యంగ్ హీరోల్లో నిఖిల్ ది డిఫరెంట్ వే. నిఖిల్ అలా థింక్ చేయగలిగాడు కాబట్టే ఈ రోజు మార్కెట్ లో నిలబడగలిగాడు. ఓవైపు వారసుల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా..తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ అయిందంటే? కారణం అతనిలో ఇన్నోవేటివ్ ఐడియాలజీనే.సరిగ్గా నిఖిల్ కి అలాంటి ఐడియాలిజం ఉన్న దర్శకులు తోడవ్వడంతోనే ఇదంతా సాధ్యమైంది. నిఖిల్ తో పాటు..కొత్త దర్శకులు సక్సస్ అయ్యారంటే? కారణం వాళ్లలో ఉన్న శృజనాత్మకత.హీరోలంతా మూస మార్గంలో వెళ్తుంటే నిఖిల్ తెలివైన వాళ్లని వెతికి పట్టుకుని సినిమాలు చేసి సక్సెస్ లు అందుకున్నాడు. నికిల్ తో పాటు పరిశ్రమకి వచ్చిన వారు చాలా మంది పెట్టెబేడ సర్దేసారు. నిఖిల్ ఒక్కడే ఇంకా మార్కెట్ లో నెంబర్ వన్ గా నిలబడ్డాడు.ఎంత మంది హీరోలొచ్చినా? నిఖిల్ కి పోటీ కానే కాదు అన్నది ఇప్పటివరకూ కొంత మంది లో ఉన్న అభిప్రాయం. అయితే నిఖిల్ కి పోటీగా ఇప్పుడో వారసుడు వచ్చినట్లే కనిపిస్తుంది.అతనే మెగా మేనల్లుడు సాయితేజ్. ‘విరూపాక్ష’తో సాయితేజ్ తనలో కొత్త యాంగిల్ ని పరిచయం చేసాడు. ఈ మిస్టికల్ థ్రిల్లర్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో? సాయితేజ్ పూర్తి స్థాయిలో డిఫరెంట్ వేలో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు. మూస పద్ధతిని వదిలేసి ఇన్నోవేటివ్ స్టోరీల్లో నటించాలని ఆసక్తి చూపిస్తున్నాడు. కమర్షియల్ హీరోగా నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నాలన్ని బెడిసి కొట్టాయి.డిఫరెంట్ గా చేసిన ఒక్క ప్రయత్నం ఊహించని ఫలితాన్ని అందించింది. ఈ సక్సెస్ తేజ్ చాలా మార్పులే తీసుకొచ్చింది. కొత్త కథల్ని... డిఫరెంట్ ఐడియాలతో వచ్చే యువతరాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. సాయితేజ్ తదుపరి సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే ఉంటుందని వినిపిస్తుంది. ఇదే వేడిలో వరుసగా మూడు నాలుగు సక్సెస్ లు అందుకుంటే? సాయితేజ్ రేంజ్ మారిపోతుంది. విరూపాక్ష ఇతర భాషల్లో కూడా రిలీజ్ అవుతుంది. అక్కడా విజయం సాధిస్తే ఆలోచనలో మరింత పరిణితి కనిపిస్తుంది. ఇలా జర్నీ మొదలైతే నిఖిల్ కి మెగా వారసుడు నుంచి గట్టి పోటీనే ఎదురవుతుంది.

## మరో సాలిడ్ ప్రాజెక్ట్ లాక్ చేసిన నిఖిల్.!



మన టాలీవుడ్ లో యంగ్ హీరోస్ లో ఈ హీరో నుంచి సినిమాలు అంటే మినిమమ్ గ్యారెంటీ కొత్త సబ్జెక్టు లతో వస్తాడు అని ముద్ర ఉన్న హీరో నిఖిల్ సిద్దార్థ్. త స్వామి రారా నుంచి ట్రాక్ మార్చిన ఈ యంగ్ హీరో ఇప్పుడు సాలిడ్ యాక్షన్ అండ్ స్పై థ్రిల్లర్ చిత్రం “స్పై” తో సిద్ధంగా ఉన్నాడు. అయితే ఈ యంగ్ హీరో లైనప్ పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ మాకు తెలిసింది. మరి నిఖిల్ అయితే ఇప్పుడు తన స్వామి రారా దర్శకుడు సుధీర్ వర్మతో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. రీసెంట్ గానే సుధీర్ వర్మ ఓ కథని నరేట్ చేయగా నిఖిల్ కి అయితే ఈ కథ నచ్చిందని తెలుస్తుంది. దీనితో వెంటనే ఓకే చేసాడట. ఇక ఈ చిత్రంలో అయితే మజిలీ యంగ్ హీరోయిన్ దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్ గా నటించనుందట. మరి సుధీర్ వర్మ అయితే రీసెంట్ చేసిన చిత్రం “రావణాసుర” కాగా దీనికి థ్రిల్లర్ మూవీ లవర్స్ నుంచి డీసెంట్ ఫీడ్ బ్యాక్ వచ్చింది. ఇక మరి సిద్దార్థ్ తో ఎలాంటి సినిమా చేయనున్నాడో చూడాలి.

జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989